### పట్టాలెక్కిన తొలి వందేభారత్ స్లీపర్ రైలు..
## జెండా ఊపిన ప్రధాని మోదీ

ఇంటర్నెట్ డెస్క్: భారత్‌లో తొలి వందేభారత్ స్లీపర్ రైలు పట్టాలెక్కింది. పశ్చిమ బెంగాల్‌లోని మాల్దాలో జరిగిన కార్యక్రమంలో ఈ అధునాతన రైలును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జెండా ఊపి ప్రారంభించారు. అంతకుముందు స్లీపర్ రైల్లో ప్రయాణించే విద్యార్థులతో మోదీ ముచ్చటించారు. రైలు లోపలికి వెళ్లి అందులోని సౌకర్యాలను ప్రధాని పరిశీలించారు. పశ్చిమ బెంగాల్‌లోని హావ్‌డా- అస్సాంలోని గువాహటి (కామాఖ్య) మధ్య ఈ రైలు రాకపోకలు సాగించనుంది. వందేభారత్ స్లీపర్ రైలు గంటకు 180 కి.మీ. గరిష్ఠ వేగాన్ని సాధించగలిగింది. రైల్వే భద్రత కమిషనర్ (సీఆర్ఎస్) సమక్షంలో కోటా (రాజస్థాన్) నుంచి నాగ్దా (మధ్యప్రదేశ్) మధ్య తుది పరీక్షలు నిర్వహించగా రైలు ఈ వేగాన్ని చేరుకుంది. గాజు గ్లాసుల్లో నీళ్లు నింపి ఒకదానిపై ఒకటిగా ఈ రైలింజిన్‌లో ఉంచినా.. రైలు గరిష్ఠ వేగాన్ని చేరుకున్నప్పుడు కూడా ఏమాత్రం నీళ్లు తొణకకపోవడాన్ని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ గతంలో సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు.

### వందే భారత్ స్లీపర్ రైలు.. ఈ ఫీచర్లు తెలుసా?

ఈ రైల్లో 16 కోచ్‌లు ఉన్నాయి. వీటిలో ఆకర్షణీయమైన (ఏసీ) స్లీపర్ బెర్తులు, అధునాతన సస్పెన్షన్ వ్యవస్థ, నిప్పును గుర్తించే వ్యవస్థలు, సీసీటీవీ నిఘా వంటివి ఉంటాయి. విమానంలో ప్రయాణించిన అనుభూతిని కలిగించేలా ఇందులో సౌకర్యాలను ఏర్పాటుచేశారు. ఇందులో కనీస ఛార్జి రూ.960 నుంచి ప్రారంభమవుతుంది. ఆర్ఏసీ, వెయిటింగ్ లిస్ట్ వంటి వాటిని ఇందులో అనుమతించరు.

## ప్రపంచ స్వచ్ఛ ఇంధన రంగంలో మైలురాయి

అమరావతి: ప్రపంచ స్వచ్ఛ ఇంధన రంగంలో ఆంధ్రప్రదేశ్ మైలురాయి సాధించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 2024 అక్టోబర్‌లో ఆంధ్రప్రదేశ్ సమగ్ర స్వచ్ఛ ఇంధన విధానాన్ని ప్రారంభించినప్పుడు.. ఏపీని దేశ గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా తీర్చిదిద్దాలనే స్పష్టమైన సంకల్పాన్ని వ్యక్తం చేశామని గుర్తుచేశారు. కాకినాడలో ఏఎం గ్రీన్ సంస్థ చేపడుతున్న 1.5 ఏఎం గ్రీన్ అమోనియా ప్రాజెక్టు ఏర్పాటు పనులు ప్రారంభించనుండటం మైలురాయిగా నిలుస్తోందన్నారు. దీని ద్వారా ఆంధ్రప్రదేశ్ నికర గ్రీన్ ఎనర్జీ ఎగుమతిదారుగా మారే దిశగా మరో కీలక అడుగు వేసిందని సీఎం తెలిపారు. 10 బిలియన్ డాలర్ల విలువైన ఈ సమగ్ర పెట్టుబడి ప్రాజెక్ట్‌లో 7.5 గిగావాట్ల సౌర, పవన విద్యుత్ సామర్థ్యం, 1 గిగావాట్ పంప్డ్ స్టోరేజ్ హైడ్రో విద్యుత్ కేంద్రం ఉన్నాయన్న ఆయన.. అన్నీ ఆంధ్రప్రదేశ్‌లోనే ఏర్పాటు కావడం తమ ఎండ్-టు-ఎండ్ స్వచ్ఛ ఇంధన ఎకోసిస్టమ్ బలాన్ని స్పష్టంగా చూపిస్తోందన్నారు. కాకినాడలో ఉత్పత్తి అయ్యే గ్రీన్ అమోనియా జర్మనీతో పాటు ఇతర అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతి అవుతుందని తెలిపారు. ఇది ప్రపంచంలోనే తొలి తరహా ప్రాజెక్ట్ అని సీఎం అన్నారు. ఈ చారిత్రక ప్రాజెక్ట్‌కు సంబంధించిన పరికరాల ఏర్పాటు కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, తాను పాల్గొంటున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

### అమెరికాకు పెట్టుబడులు తీసుకొచ్చేది
## భారత్ తప్ప పాకిస్థాన్ కాదు

ఢిల్లీ: భారత్, పాకిస్థాన్‌లతో అమెరికా సంబంధాలపై ఆ దేశ కాంగ్రెస్ సభ్యుడు, రిపబ్లికన్ పార్టీ నేత రిచ్ మెక్‌కార్మిక్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా.. పాకిస్థాన్‌తో కంటే భారత్‌తో సంబంధాలను బలోపేతం చేసుకోవాలని ఆయన సూచించారు. అమెరికాకు పెట్టుబడులను తీసుకొచ్చేది భారత్ తప్ప పాకిస్థాన్ కాదనే విషయాన్ని గుర్తించాలని అన్నారు. ప్రతిభావంతులైన నిపుణులను, ఉద్యోగులను భారత్ అమెరికాకు పంపిస్తోందని ఆయన పేర్కొన్నారు. అమెరికా అభివృద్ధిలో భారతదేశం, అక్కడి నిపుణులు, ఉద్యోగుల పాత్ర ఎంతో ఉందని ఆయన వ్యాఖ్యానించారు. భారత్‌కు చెందిన కంపెనీలు అమెరికాలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తాయని అన్నారు. భారత్‌ను అమెరికా దూరం చేసుకోకూడదని, ఒకవేళ అదే జరిగితే అమెరికాకే నష్టమని ఆయన పేర్కొన్నారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికను భారత్ లెక్కచేయడం లేదని, ఇది అధ్యక్షుడి ఆగ్రహానికి కారణమైందని ఆయన అన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు చేయవద్దని ట్రంప్ హెచ్చరించినప్పటికీ భారత్ మాత్రం కొనుగోళ్లను ఆపడం లేదని గుర్తు చేశారు. ఇది నచ్చని ట్రంప్, భారత్ పట్ల కఠిన వైఖరిని అవలంభిస్తున్నారని వ్యాఖ్యానించారు. కానీ భారతదేశం ప్రయోజనాల గురించి ఆలోచించిన ప్రధాని నరేంద్ర మోదీ ఎవరి మాటను లెక్క చేయకుండా రష్యా నుంచి చమురును కొనుగోలు చేస్తున్నారని తెలిపారు.

## తెలంగాణలో కార్పొరేషన్ మేయర్లు, మున్సిపల్ ఛైర్‌పర్సన్‌ల రిజర్వేషన్లు ఖరారు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలోని కార్పొరేషన్ మేయర్లు, మున్సిపల్ ఛైర్‌పర్సన్‌ల రిజర్వేషన్లను ప్రభుత్వం ఖరారు చేసింది. 121 మున్సిపాలిటీల్లో ఎస్టీలకు 5, ఎస్సీలకు 17, బీసీలకు 38 మున్సిపల్ ఛైర్‌పర్సన్ పదవులను కేటాయించారు. మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు వర్తిస్తాయి. ఈ మేరకు మున్సిపల్ శాఖ డైరెక్టర్ శ్రీదేవి ఉత్తర్వులు జారీ చేశారు.

### వివిధ కార్పొరేషన్‌లకు ఖరారు చేసిన రిజర్వేషన్లు

వివిధ కార్పొరేషన్‌లకు ఖరారు చేసిన రిజర్వేషన్లు ఈ విధంగా ఉన్నాయి. కొత్తగూడెం కార్పొరేషన్‌కు ఎస్టీ జనరల్, రామగుండం కార్పొరేషన్‌కు ఎస్సీ జనరల్, మహబూబ్ నగర్ కార్పొరేషన్ బీసీ మహిళ, మంచిర్యాల కార్పొరేషన్ బీసీ జనరల్, కరీంనగర్ కార్పొరేషన్ బీసీ జనరల్, జీహెచ్ఎంసీ మహిళ జనరల్, గ్రేటర్ వరంగల్ జనరల్, ఖమ్మం, నల్గొండ, నిజామాబాద్ కార్పొరేషన్‌లలో మహిళ జనరల్‌ను ఖరారు చేశారు.

## మరాఠీల కోసం పోరాటం కొనసాగుతుంది

ఢిల్లీ: బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ మరియు 28 మున్సిపాలిటీలకు జరిగిన ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించింది. బీజేపీ-శివసేన (ఏక్‌నాథ్ షిండే) కూటమి విజయం సాధించగా, థాకరే కుటుంబం వెనుకబడింది. ఈ నేపథ్యంలో ముంబై ఫలితాలపై శివసేన(యూబీటీ) పార్టీ అధికార పత్రిక సామ్నాలో సంపాదకీయం ప్రచురితమైంది. ముంబై నగరం భవిష్యత్తు ప్రస్తుతం క్రాస్ రోడ్స్‌లో ఉందని సామ్నా పత్రిక ఆందోళన వ్యక్తం చేసింది. మరాఠీల కోసం పోరాటం కొనసాగుతుందని పేర్కొంది. ఈవీఎంలలో తారుమారు జరిగిందని, ఓటర్లకు డబ్బులు పంచారని, బోగస్ ఓటింగ్ జరిగిందని సామ్నా విమర్శించింది. ఓట్ల లెక్కింపు అర్ధరాత్రి వరకు కొనసాగడాన్ని ప్రశ్నించింది. ముంబైలో మరాఠాల ప్రయోజనాలను ఎవరు కాపాడుతారని 'సామ్నా' ప్రశ్నించింది. ఈ ఎన్నికల్లో శివసేన (యూబీటీ), మహారాష్ట్ర నవనిర్మాణ సేన (ఎంఎన్ఎస్) పార్టీలకు తగిలిన దెబ్బలు స్వల్పమైనవే అయినప్పటికీ, ముంబై వారసత్వానికి నష్టం వాటిల్లుతుందని హెచ్చరించింది. ప్రాంతీయ శక్తులను బలహీనపరిచేందుకు కారకులైన వారు ముంబై నినాదాన్ని వదిలేస్తారని ఆరోపించింది. సంయుక్త మహారాష్ట్ర ఉద్యమంలో 106 మంది మరణించారని గుర్తు చేస్తూ, ప్రస్తుత పరిస్థితిని చూసి సంతాపం తెలపడం తప్ప ఏమీ చేయలేమని పేర్కొంది. ముంబై ఆత్మను కాపాడుకోవడానికి మళ్లీ పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. ముంబై, మరాఠీ గుర్తింపును కాపాడుకోవడానికి చేయాల్సిన పోరాటం ఇంకా ముగియలేదని పేర్కొంది. బీజేపీ మద్దతుతో ముంబై నగరాన్ని కార్పొరేట్ ప్రయోజనాలకు అప్పగించే ప్రయత్నం జరిగిందని ఆరోపించింది. బీఎంసీ ఎన్నికల దృష్ట్యా యావత్ భారతదేశం ముంబై వైపు దృష్టి సారించిందని పేర్కొంది. అవినీతి, కుంభకోణాలు, ఈవీఎంల తారుమారు, డబ్బు పంపిణీ ద్వారా ముంబై నగరాన్ని బీజేపీ మద్దతుతో స్వాధీనం చేసుకోవడానికి కార్పొరేట్ శక్తులు ప్రయత్నించాయని పేర్కొంది. తుది ఫలితాలు ప్రకటించకముందే విజయోత్సవాలు జరుపుకున్నారని గుర్తు చేసింది. ఇది ఎన్నికల మోసాన్ని ప్రతిబింబిస్తుందని పేర్కొంది. ప్రాంతీయ శక్తుల సంకల్పం స్థిరంగా ఉంటుందని 'సామ్నా' పేర్కొంది. అధికార పార్టీ బాలాసాహెబ్ థాకరే సైద్ధాంతిక వారసత్వాన్ని నీరుగార్చిందని, మరాఠీ ప్రజలను వెన్నుపోటు పొడిచేందుకు కనీవినీ ఎరగని రీతిలో ఆర్థిక వనరులను ఉపయోగించిందని ఆరోపించింది. ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ ముంబై సాంస్కృతిక, సంప్రదాయాలను కాపాడటం కోసం పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేసింది. శివసేనలోని ఏక్‌నాథ్ షిండే వర్గం అవకాశవాద రాజకీయాలతో బీజేపీ మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిందని పేర్కొంది.

### చైనా స్కూలులో నోరో వైరస్ కలకలం..
## వంద మందికి పైగా సోకిన వైరస్

చైనా: చైనాలోని ఓ స్కూలులో వైరస్ కలకలం రేగింది. వంద మందికి పైగా విద్యార్థులు అనారోగ్యానికి గురికావడంతో వైద్యాధికారులు రంగంలోకి దిగి పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో 103 మంది విద్యార్థులకు 'నోరా వైరస్' సోకినట్లు తేలింది. దీంతో అప్రమత్తమైన అధికార యంత్రాంగం.. క్లాస్ రూమ్ లతో పాటు స్కూలు ఆవరణలో వైరస్ ను నాశనం చేసే మందును చల్లారు. వైరస్ బాధిత విద్యార్థులకు చికిత్స అందజేస్తూనే మిగతా విద్యార్థులకు వైరస్ సోకకుండా చర్యలు చేపట్టారు. బాధిత విద్యార్థులు అందరూ కోలుకుంటున్నారని వివరించారు. రోజూ విద్యార్థుల ఆరోగ్యాన్ని పరీక్షిస్తూ ప్రత్యేక హాజరు తీసుకుంటున్నట్లు తెలిపారు. స్కూలు పరిసరాల్లోని నివాస సముదాయాల్లో ఉంటున్న వారికి వైరస్ పరీక్షలు చేపట్టినట్లు వివరించారు. గ్వాంగ్ డాంగ్ ప్రావిన్స్ డిసీజ్ కంట్రోల్ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఏటా అక్టోబర్ నుంచి మార్చి మధ్య ప్రావిన్స్ లో నోరో వైరస్ విజృంభిస్తుందని అధికారులు తెలిపారు. వైరస్ బాధితులు ప్రధానంగా వాంతులు, విరేచనాలతో బాధపడుతుంటారని చెప్పారు. ఈ వైరస్ సాధారణమైందేనని, వైరస్ వ్యాప్తి చాలా వేగంగా ఉంటుందని వివరించారు. ఈ వైరస్ ను తొలిసారి 1968 లో అమెరికాలోని ఓహియో రాష్ట్రం నార్ వాక్ లోని ఓ స్కూలులో గుర్తించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఈ వైరస్ ను నోరో వైరస్ గా వ్యవహరిస్తున్నట్లు పేర్కొన్నారు. అమెరికాలో ఎక్కువగా ఆహారం ద్వారా ఈ వైరస్ వ్యాపిస్తుందని చెప్పారు. ఏటా ప్రపంచవ్యాప్తంగా 68.5 కోట్ల మంది ఈ వైరస్ బారిన పడుతుండగా.. అందులో 20 కోట్ల మంది ఐదేళ్లలోపు చిన్నారులేనని గణాంకాలు చెబుతున్నాయి. ఈ వైరస్ కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఏటా 50 వేల మంది చిన్నారులు సహా 20 లక్షల మంది మృత్యువాత పడుతున్నారని సమాచారం.

## ప్రపంచ క్లీన్ ఎనర్జీలో ఏపీకి అగ్రస్థానం

మొదటి పేజి తరువాయి

ఈ చరిత్రాత్మక కార్యక్రమంలో తాను, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పాల్గొన్నామని ముఖ్యమంత్రి తన ప్రకటనలో పేర్కొన్నారు. 2024 అక్టోబర్‌లో తమ ప్రభుత్వం ప్రారంభించిన సమీకృత క్లీన్ ఎనర్జీ పాలసీ ఫలాలను ఇస్తోందని, ఆనాడు తామిచ్చిన హామీకి అనుగుణంగా ఈ ప్రాజెక్టు కార్యరూపం దాల్చడం గర్వకారణమైన మైలురాయి అని చంద్రబాబు అభివర్ణించారు. ఈ ప్రాజెక్టు కోసం ఏకంగా 10 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 83,000 కోట్లు) సమీకృత పెట్టుబడి వస్తోందని వివరించారు. ఈ పెట్టుబడిలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోనే 7.5 గిగావాట్ల సౌర, పవన విద్యుత్ సామర్థ్యం, 1 గిగావాట్ పంప్డ్ స్టోరేజ్ హైడ్రో ప్లాంట్లు కూడా ఏర్పాటవుతాయని తెలిపారు.

## ప్రభుత్వ ఖజానాకు రూ.3.90 కోట్లు గండి

మొదటి పేజి తరువాయి

ప్రభుత్వ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చలాన్ల మొత్తాన్ని మార్చేసేవారు. భూ యజమానుల నుంచి పూర్తి రిజిస్ట్రేషన్ ఫీజు వసూలు చేసి, ప్రభుత్వానికి మాత్రం ఎడిట్ చేసిన తక్కువ మొత్తాన్ని చెల్లించి, మిగిలిన డబ్బును కాజేశారు. ఈ విధంగా మొత్తం 1,080 డాక్యుమెంట్లను మోసపూరితంగా రిజిస్ట్రేషన్ చేసినట్లు తేలింది. ఈ కేసు వివరాలను శుక్రవారం సన్‌ప్రీత్ సింగ్ మీడియాకు వివరిస్తూ "ప్రధాన నిందితులను బసవరాజు, జెల్లా పాండుగా గుర్తించాం. వీరి నుంచి రూ.63.19 లక్షల నగదు, రూ. కోటి విలువైన ఆస్తి పత్రాలు, ఒక కారు, ల్యాప్‌టాప్‌లు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నాం. నిందితుల బ్యాంకు ఖాతాల్లోని రూ. లక్ష సీజ్ చేశాం. పరారీలో ఉన్న నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి" అని తెలిపారు. ఈ స్కామ్‌కు సంబంధించి జనగామ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో మొత్తం 22 కేసులు నమోదు చేశారు. మొదట ఈ మోసంపై ఫిర్యాదు చేసిన శ్రీనాథ్‌కు కూడా ఈ కుంభకోణంలో ప్రమేయం ఉన్నట్లు తేలడంతో అతడిని కూడా అరెస్టు చేయడం గమనార్హం. పరారీలో ఉన్న నిందితులు పట్టుబడితే ఈ కేసులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని పోలీసులు భావిస్తున్నారు.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం తుగ్లక్ పనులు చేస్తోంది

మొదటి పేజి తరువాయి

'సేవ్ సికింద్రాబాద్' ర్యాలీకి పోలీసులు అనుమతి నిరాకరించిన నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి ఎంజీ రోడ్డులోని మహాత్మా గాంధీ విగ్రహం వరకు శాంతి ర్యాలీని పోలీసులు అడ్డుకున్నారని మండిపడ్డారు. నగర అస్తిత్వాన్ని దెబ్బతీస్తుంటే ప్రజలకు నిరసన తెలిపే హక్కు లేదా అని ఆయన ప్రశ్నించారు. ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తుగ్లక్ పనులు చేస్తోందని విమర్శించారు. సికింద్రాబాద్, హైదరాబాద్ నగరాలకు శతాబ్దాల చరిత్ర ఉందని అన్నారు. ఈ రెండు నగరాలు రెండు కళ్లు వంటివని, అలాంటిది వాటి ఐడెంటిటీని తొలగించాలని ముఖ్యమంత్రి చూస్తున్నారని ఆరోపించారు.

## మహారాష్ట్రలో సత్తా చాటిన మజ్లిస్..

మొదటి పేజి తరువాయి

గత కొన్నేళ్లుగా ఈ పార్టీ వివిధ రాష్ట్రాల్లో పోటీ చేస్తోంది. బీహార్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో పోటీ చేసి కొన్ని శాసన సభ స్థానాలను కూడా గెలుచుకుంది. తాజాగా మహారాష్ట్రలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఛత్రపతి శంభాజీనగర్, మాలేగావ్ కార్పొరేషన్‌లలో మజ్లిస్ పార్టీ మెరుగైన ఫలితాలు సాధించింది. ఛత్రపతి శంభాజీనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మజ్లిస్ పార్టీ రెండో స్థానంలో నిలువగా, మాలేగావ్‌లో అగ్రస్థానంలో నిలిచింది. శంభాజీనగర్‌లో పార్టీలో తలెత్తిన అసమ్మతి, తిరుగుబాట్లు, విమర్శలను అధిగమించి మజ్లిస్ పార్టీ 33 సీట్లు గెలుచుకుంది. 2015లో ఇక్కడ 24 సీట్లు గెలుచుకోగా, ఈసారి ఆ సంఖ్యను పెంచుకుంది.

## గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఏపీని తయారు చేస్తాం

మొదటి పేజి తరువాయి

అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. "గ్రీన్ అమ్మోనియా.. భవిష్యత్తులో పెను మార్పునకు నాంది. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి బాగా పెంచాలని ప్రధాని మోదీ కోరుతున్నారు. 2014లోనే మా ప్రభుత్వం గ్రీన్ ఎనర్జీకి నాంది పలికింది. ఇప్పుడు గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియాకు నాంది పలికాం. కాకినాడలో ఏర్పాటయ్యేది ప్రపంచంలోనే అతిపెద్ద గ్రీన్ అమ్మోనియా పరిశ్రమ. 2027 జూన్ నాటికి మొదటి దశ ఉత్పత్తి ప్రారంభమవుతుంది. గ్రీన్ అమ్మోనియా పరిశ్రమ మన రాష్ట్రానికి గేమ్ ఛేంజర్ కానుంది. బొగ్గు వినియోగం వల్ల పర్యావరణం దెబ్బతింటోంది. కాలుష్యం వల్ల సముద్రంలోనూ పెను మార్పులు వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు వెయ్యి కి.మీ సముద్ర తీరం ఉంది. 20 పోర్టులు ఏర్పాటు కానున్నాయి. ప్రపంచంలో ఎండ పుష్కలంగా ఉండేది మనదేశంలోనే. సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజ్ .. మన రాష్ట్రానికి వరం. మన సంస్కృతిని కాపాడుకుంటూనే టెక్నాలజీని వాడుకోవాలి. ఎంత ఎత్తుకు ఎదిగినా స్వగ్రామాన్ని మర్చిపోకూడదు. ఆలోచనలు ఆచరణలో పెట్టేవారు చాలా కొద్ది మందే ఉంటారు. వారిలో చలమలశెట్టి అనిల్ ఒకరు. చరిత్రను తిరగరాయడంలో తెలుగువాడు ముందున్నందుకు గర్వంగా ఉంది. ఆనాడు ఎన్టీఆర్ చొరవతో కాకినాడకు నాగార్జున ఫెర్టిలైజర్స్ కంపెనీ వచ్చింది. కాకినాడ గురించి భవిష్యత్తులో ప్రపంచవ్యాప్తంగా చర్చించుకుంటారు. ఇలాంటి పరిశ్రమలకు అనుకూలమైన పరిస్థితులన్నీ ఇక్కడ ఉన్నాయి. ప్రజలకు మేలు జరిగే ఆలోచనలను కూటమి ప్రభుత్వం వెంటనే అమలు చేస్తోంది. 2047 నాటికి మన రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తయారవుతుంది. గ్రీన్ అమ్మోనియా వల్ల వ్యవసాయ రంగానికి మేలు జరుగుతుంది. ప్రకృతి సేద్యం పెరగడమే అందరి ఆరోగ్యాలకు శ్రీరామ రక్ష. ఎరువులు, పురుగుమందుల వినియోగం బాగా తగ్గించాలి. గ్రీన్ అమ్మోనియాను ఏ దేశానికైనా ఎగుమతి చేసే అవకాశం ఉంది" అని సీఎం అన్నారు.

## బీహార్‌లో గెలిచాం.. బెంగాల్‌కు సమయం ఆసన్నమైంది

మొదటి పేజి తరువాయి

బెంగాల్ పర్యటనలో భాగంగా మాల్దాలో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో మమతా బెనర్జీ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులను మమతా బెనర్జీ ప్రభుత్వం కొల్లగొడుతోందని మోదీ ఆరోపించారు. తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి హింస, బుజ్జగింపు రాజకీయాలు కావాలని ఆయన విమర్శించారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఆయన నొక్కి చెప్పారు. రాష్ట్రానికి అసలైన సవాల్ చొరబాటుదారులేనని మోదీ పేర్కొన్నారు. చొరబాట్లను అరికట్టడంలో తృణమూల్ ప్రభుత్వం విఫలమైందని ఆయన దుయ్యబట్టారు. మాల్దా, ముర్షిదాబాద్ వంటి ప్రాంతాల్లో అల్లర్లు చెలరేగడానికి చొరబాట్లే కారణమని ఆయన ఆరోపించారు. బెంగాల్ రాష్ట్రానికి వరద సహాయ నిధులను కేంద్రం 40 సార్లు అందించినా, ఆ నిధులు అసలైన లబ్ధిదారులకు చేరలేదని ప్రధానమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. బెంగాల్ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యమిచ్చే బీజేపీ ప్రభుత్వం ఇక్కడ అధికారంలోకి రావాలని ఆకాంక్షిస్తున్నారని ఆయన అన్నారు.

### గణతంత్ర దినోత్సవం.. ఉగ్రవాద ముప్పుపై
## నిఘా వర్గాల హెచ్చరిక

ఢిల్లీ: ఈ సంవత్సరం గణతంత్ర దినోత్సవ వేడుకలను లక్ష్యంగా చేసుకుని ఖలిస్థానీ, బంగ్లాదేశ్ కేంద్రంగా ఉన్న ఉగ్రవాద సంస్థలు దాడులకు ప్రణాళికలు రచిస్తున్నట్లు నిఘా వర్గాలు హెచ్చరించాయి. హర్యానా, ఢిల్లీ-ఎన్‌సీఆర్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలలో ఉగ్ర నెట్‌వర్క్‌ను విస్తరిస్తున్నట్లు సమాచారం ఉందని, అక్కడ హైఅలర్ట్ ప్రకటించినట్లు తెలిపారు. దేశ అంతర్గత భద్రతను దెబ్బతీయడానికి ఖలిస్థానీ, బంగ్లాదేశ్ కేంద్రంగా పనిచేస్తోన్న ఉగ్రవాద సంస్థలు స్థానిక గ్యాంగ్‌స్టర్లను ఉపయోగించుకుంటున్నాయని పేర్కొన్నాయి. గత ఏడాది ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో కారు బాంబు పేలుడు సంభవించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నిఘా వర్గాల హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. ఢిల్లీతో పాటు ప్రముఖ నగరాలు, ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేయాలని అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేశారు. పంజాబ్‌కు చెందిన గ్యాంగ్‌స్టర్లు విదేశాల నుంచి పనిచేస్తున్న ఖలిస్తానీ, రాడికల్ హ్యాండ్లర్లకు సహకరిస్తున్నారని ఇంటెలిజెన్స్ వర్గాలు తెలిపాయి. "ఉగ్రవాద సంస్థలు తమ ఎజెండాను ముందుకు తీసుకెళ్లడానికి, అంతర్గత భద్రతను దెబ్బతీసేందుకు క్రిమినల్ నెట్‌వర్క్‌లను ఉపయోగించుకుంటున్నాయి" అని పేర్కొన్నాయి.

### ముప్పు ఎదురయ్యే అవకాశం: విమానయాన
## సంస్థలకు అమెరికా ఏవియేషన్ సంస్థ హెచ్చరిక

ఢిల్లీ: మెక్సికోపై దాడి చేయడానికే అమెరికా విమానయాన సంస్థలకు ఆ దేశ ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్ఏఏ) నోటీసులు జారీ చేసిందా? అనే వాదనలు వినిపిస్తున్నాయి. తన విమానయాన సంస్థలకు ఎఫ్ఏఏ హెచ్చరికలు జారీ చేసింది. మెక్సికో, సెంట్రల్ అమెరికా, పనామా సహా తూర్పు పసిఫిక్ మహా సముద్రంలోని కొన్ని ప్రాంతాల గగనతలం మీదుగా ప్రయాణిస్తున్నప్పుడు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించింది. సైనిక కార్యకలాపాల నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో ముప్పు ఎదురయ్యే అవకాశం ఉందని విమానయాన సంస్థలను హెచ్చరించింది. 60 రోజుల వరకు ఈ నోటీసు అమల్లో ఉంటుందని తెలిపింది. విమానం ఎంత ఎత్తులో ఉన్నా, ల్యాండింగ్, టేకాఫ్ దశల్లో ఉన్నప్పటికీ వాటికి ముప్పు ఎదురయ్యే ప్రమాదం ఉంటుందని నోటీసుల్లో పేర్కొంది. సాధారణంగా సమీప ప్రాంతాల్లో యుద్ధం లేదా ఉద్రిక్త పరిస్థితులు ఉన్న సమయాల్లో ఇలాంటి నోటీసులు జారీ చేస్తారు. మెక్సికోలో ఉన్న మాదకద్రవ్యాల ముఠాలు, స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తామంటూ ఇటీవల ట్రంప్ హెచ్చరించారు. మెక్సికో, క్యూబా, కొలంబియా వంటి దేశాలు మాదకద్రవ్యాలను తయారు చేస్తూ అమెరికాలోకి అక్రమంగా సరఫరా చేస్తున్నాయని ట్రంప్ ఆరోపించారు. ఈ క్రమంలో ఎఫ్ఏఏ హెచ్చరికలు జారీ చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

### ఇండోనేషియా తీరుతో భారత్ అలర్ట్..
## తెరపైకి పాక్ జేఎఫ్-17 జెట్లు

ఢిల్లీ: భారత్‌తో 450 మిలియన్ డాలర్ల విలువైన బ్రహ్మోస్ క్షిపణి ఒప్పందం తుది దశకు చేరుకున్న తరుణంలో ఇండోనేషియా మరోవైపు పాకిస్థాన్‌తో ఫైటర్ జెట్ల కొనుగోలు కోసం చర్చలు జరపడం ఢిల్లీని అప్రమత్తం చేసింది. పాకిస్థాన్-చైనా సంయుక్తంగా అభివృద్ధి చేసిన జేఎఫ్-17 థండర్ ఫైటర్ జెట్లపై జకార్తా ఆసక్తి చూపడంపై భారత రక్షణ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇటీవల ఇండోనేషియా రక్షణ మంత్రి స్జాఫ్రీ స్జాంసోద్దీన్ పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో పర్యటించారు. అక్కడ పాక్ వైమానిక దళ చీఫ్, ఎయిర్ చీఫ్ మార్షల్ జహీర్ అహ్మద్ బాబర్ సిద్ధూతో సమావేశమయ్యారు. ఈ భేటీలో సుమారు 40 జేఎఫ్-17 బ్లాక్-III ఫైటర్ జెట్లు, డ్రోన్లు, ఇతర సైనిక వ్యవస్థల కొనుగోలుపై చర్చలు జరిపినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ఈ వార్తలతో భారత వ్యూహాత్మక వర్గాల్లో కలవరం మొదలైంది. ఈ నేపథ్యంలో ఈ వార్తలపై ఇండోనేషియా రక్షణ శాఖ స్పందించింది. పాక్‌తో చర్చలు సాధారణ రీతిలోనే జరిగాయని, ఇరు దేశాల మధ్య రక్షణ సహకారంపై మాత్రమే మాట్లాడామని స్పష్టం చేసింది. ఎలాంటి కీలక నిర్ణయాలు తీసుకోలేదని ఇండోనేషియా రక్షణ శాఖ ప్రతినిధి, బ్రిగేడియర్ జనరల్ రికో రికార్డో సిరైత్ తెలిపారు. భారత్‌ను ఇండోనేషియా కీలక వ్యూహాత్మక భాగస్వామిగా పరిగణిస్తున్న సమయంలోనే, పాకిస్థాన్‌తో రక్షణ ఒప్పందాలకు మొగ్గు చూపడం గమనార్హం. ఒకేసారి రెండు దేశాలతో చర్చలు జరపడం ద్వారా ఇండోనేషియా తన సైనిక అవసరాల కోసం అన్ని మార్గాలను అన్వేషిస్తున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ కొత్త పరిణామాలు భారత్-ఇండోనేషియా బ్రహ్మోస్ ఒప్పందంపై ఎలాంటి ప్రభావం చూపుతాయో వేచి చూడాలి.

## దేశానికే దిక్సూచి.. 'స్వర్ణ' చంద్రగిరి

తిరుపతి: తిరుపతి జిల్లాలోని చంద్రగిరి మండలాన్ని దేశానికే ఆదర్శంగా నిలిచేలా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకారం చుట్టారు. ఇప్పటికే సత్ఫలితాలనిచ్చిన స్వర్ణ కుప్పం, స్వర్ణ నారావారిపల్లె స్ఫూర్తితో.. ఇప్పుడు 'స్వర్ణ చంద్రగిరి' పేరుతో అభివృద్ధి ప్రణాళికను ప్రకటించారు. ప్రజల జీవన ప్రమాణాలను పెంచడమే లక్ష్యంగా, సుస్థిరాభివృద్ధి సాధించేలా ఈ ప్రణాళికను అమలు చేయాలని ఆయన గురువారం జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు.

### నారావారిపల్లె.. ప్రగతికి ఆనవాలు

గతేడాది సంక్రాంతి పండగ నాడు కందులవారిపల్లె, చిన్న రామాపురం, ఎ.రంగంపేట గ్రామాలను ఎంపిక చేసి 'స్వర్ణ నారావారిపల్లె' కార్యక్రమానికి సీఎం అంకురార్పణ చేశారు. కేవలం ఏడాది కాలంలోనే ఈ ప్రాజెక్టు అద్భుత ఫలితాలను సాధించింది. ఈ గ్రామాల్లోని ప్రతి ఇంటిపై వంద శాతం సౌర ఫలకాలను అమర్చారు. తద్వారా ఇంధన స్వయం సమృద్ధిని సాధించి, ప్రతి ఇంటికీ ఉచితంగా విద్యుత్ వెలుగులు అందిస్తున్నారు. దేశంలోనే వంద శాతం సోలారైజేషన్ సాధించిన గ్రామంగా నారావారిపల్లె రికార్డు సృష్టించింది. శాస్త్రీయ పద్ధతుల్లో పాడిపరిశ్రమను నిర్వహించడం, ప్రకృతి సేద్యం విస్తరణ వంటి చర్యలతో ప్రజల తలసరి ఆదాయం ఏకంగా 20 శాతం పెరిగింది.

సంక్షేమం- నైపుణ్యం జోడెద్దులుగా..

ఆదాయం పెంచడమే కాకుండా, జీవన ప్రమాణాల పెంపుపై ప్రభుత్వం దృష్టి సారించింది. మహిళలు, యువతకు ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేలా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందజేస్తున్నారు. మౌలిక సదుపాయాల కల్పనతో ఏడాదిలోనే గ్రామాల రూపురేఖలు మారిపోయాయి.

ఏడాదిలోగా లక్ష్య సాధన

స్వర్ణ నారావారిపల్లె విజయవంతం కావడంతో, ఆ స్ఫూర్తిని చంద్రగిరి మండలం అంతటా విస్తరించాలని సీఎం నిర్ణయించారు. కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులతో గురువారం నిర్వహించిన సమీక్షలో సీఎం మాట్లాడుతూ.. ఏడాదిలోపు అభివృద్ధి లక్ష్యాలను సాధించి చంద్రగిరిని దేశానికే దిక్సూచిగా నిలపాలని ఆదేశించారు. స్వల్ప కాలంలోనే ఆశించిన ఫలితాలను రాబట్టిన జిల్లా యంత్రాంగాన్ని, ప్రజాప్రతినిధులను అభినందించారు.

### ఇన్‌ఫ్లుయెన్సర్ల 'లక్కీ డ్రా' ప్రకటనలు..
## హెచ్చరించిన సజ్జనార్

హైదరాబాద్: సామాజిక మాధ్యమాల్లో లక్కీ డ్రా పేరుతో జరుగుతున్న మోసాలపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ స్పందించారు. "రీల్స్‌లో బిల్డప్... రియాల్టీలో ఫ్రాడ్, లక్కీ డ్రా ఇన్‌ఫ్లుయెన్సర్ల పట్ల జాగ్రత్త" అంటూ 'ఎక్స్' వేదికగా హెచ్చరించారు. లక్కీ డ్రా పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారంటూ ఇన్‌ఫ్లుయెన్సర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ఇన్‌ఫ్లుయెన్సర్లను విశ్వసించవద్దని ప్రజలకు సూచించారు. కొంతమంది ఇన్‌ఫ్లుయెన్సర్లు కార్లు, బైకులు, ప్లాట్లు, డీజేలు ఇస్తామని లక్కీ డ్రాల పేరుతో మోసాలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్ల దందా ఆగిపోవడంతో లక్కీ డ్రాలు అంటూ కొత్త వేషాలతో ఇన్‌ఫ్లుయెన్సర్లు దర్శనమిస్తున్నారని వెల్లడించారు. అమాయకపు ప్రజల ఆశలను ఆసరాగా చేసుకుని నిండా ముంచుతున్నారని, అలాంటి ఇన్‌ఫ్లుయెన్సర్లపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## స్టార్టప్ రంగంలో ప్రపంచానికి నాయకత్వం వహించాలి

దిల్లీ: భారత దేశంలో స్టార్టప్ సంస్థలు తయారీ, డీప్ టెక్నాలజీ రంగాలపై దృష్టి పెట్టాలని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఇక్కడ భారత మండపంలో 'స్టార్టప్ ఇండియా' పదో వార్షికోత్సవంలో మాట్లాడారు. ఈ సందర్భంగా దేశ ఆర్థిక భవిష్యత్తుకు స్టార్టప్‌లు కీలకమని పేర్కొన్నారు. ఈ రంగంలో ప్రపంచానికి భారత్ నాయకత్వం వహించాలని.. ఇదే యువత లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు. "పదేళ్ల క్రితం దేశంలో 500 అంకుర సంస్థలు ఉంటే, ప్రస్తుతం 2 లక్షల పైనే ఉన్నాయి. 2014లో నాలుగు యూనికార్న్‌లు మాత్రమే ఉంటే ఇప్పుడు వాటి సంఖ్య 125కు చేరుకుంది. ఈ విజయగాథను ప్రపంచం ఆశ్చర్యంతో చూస్తోంది. ఇందులో మహిళల పాత్ర కూడా ఉంది. 45 శాతం స్టార్టప్‌లలో స్త్రీల భాగస్వామ్యం ఉంది. ప్రస్తుత యువత అందరూ నడిచిన సౌకర్యవంతమైన దారుల్లో ప్రయాణించటానికి ఇష్టపడటం లేదు. కొత్త దారులను సృష్టించుకుంటోంది.

## అమ్ముడుపోయిన 'కోటరీల' మధ్య 'బందీలుగా' ఉన్న నాయకులారా ఆలోచించుకోండి: విజయసాయిరెడ్డి

రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కొందరు ప్రజా నాయకులు తమ చుట్టూ ఉన్న కోటరీల మధ్య బందీలుగా ఉన్నారని, భవిష్యత్తులో వారికి ప్రమాదం పొంచి ఉందని ఆయన హెచ్చరించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టారు.వెనెజువెలాలో భారీ ప్రజాదరణ ఉన్న అధ్యక్షుడిని, ఆయన భార్యను అమెరికా సులువుగా ఎత్తుకుపోయిందని గుర్తు చేశారు. అధ్యక్షుడి చుట్టూ ఉన్న ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్, ఇంటెలిజెన్స్ చీఫ్‌లు అమ్ముడుపోవడమే దీనికి కారణమని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. భారీ సైన్యం, యుద్ధ విమానాలు ఉన్నా ఎలాంటి ప్రతిఘటన లేకుండా ఇది జరిగిందంటే దానికి కారణం "వారంతా అమ్ముడు పోవటమే కదా" అని ట్వీట్ చేశారు.ఈ ఉదంతాన్ని ఉదాహరణగా చూపుతూ, "అమ్ముడు పోయిన కోటరీల మధ్య బందీలుగా ఉన్న ఓ ప్రజా నాయకులారా ఆలోచించుకోండి. భవిష్యత్తులో ఇక్కడ మీకూ ఏం జరగబోతోందో ఇప్పటికైనా గుర్తించండి!" అని ఆయన తన పోస్టులో ఘాటుగా హెచ్చరించారు.

## రంగారెడ్డిని ఎంఐఎంకు ఇచ్చేస్తారా?: ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి

రంగారెడ్డి జిల్లాను సగం ఎంఐఎంకు అప్పజెప్పాలనే ప్రయత్నం జరుగుతోందని.. కాంగ్రెస్ ప్రభుత్వంపై చేవెళ్ల బీజేపీ ఎంపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. రంగారెడ్డి జిల్లాను ముక్కలు చేసి.. ఆగం చేయకండి. ప్రజాభిప్రాయం లేకుండా మున్సిపల్ విభజన జరుగుతుంది అంటూ వ్యాఖ్యలు చేశారు.చేవెళ్ల బీజేపీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'రంగారెడ్డి చుట్టుపక్కల ఉన్న గ్రామాలను చార్మినార్‌లో కలుపుతున్నారు. రంగారెడ్డి జిల్లాను సగం ఎంఐఎంకు అప్పజెప్పుతున్నారా?. పాతబస్తీలో నీళ్ల బిల్లులు, కరెంట్ బిల్లులు కడతారా?. కట్టని వారితో మా జిల్లా ప్రజలను ఎందుకు కలుపుతున్నారు?. మెజారిటీగా హిందూ ప్రజలున్న గ్రామాలను చార్మినార్‌లో కలపడం సరైంది కాదు. పాతబస్తీలో బిల్లుల ఎగవేత వల్ల వాటర్ బోర్డ్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్లు నష్టాల పాలవుతున్నాయి.

అఖండ భూమి

సోమవారం 19-01-2026

## మోదుకూరు గ్రామ దేవత ఊడుగులమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే బండారు



**ఆలమూరు, జనవరి 18(అఖండ భూమి న్యూస్):** మోదుకూరు గ్రామ దేవత ఊడుగులమ్మ అమ్మవారి జాతర సందర్భంగా కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆదివారం అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలమూరు మండల కూటమి నాయకులు,మోదుకూరు గ్రామ కూటమి నాయకులు ఆయనకు సాదర స్వాగతం పలికారు. ఎమ్మెల్యే బండారు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## గంటా వారి మొదటి పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న డాక్టర్ చల్లా.



**ఆలమూరు, జనవరి 18(అఖండ భూమి న్యూస్):ఆలమూరు** మండలం పెదపళ్ళలో ఆదివారం ఘనంగా జరిగిన గంటా స్వయం ప్రకాష్ ఇందుప్రియ దంపతుల ముద్దుల కుమారుడు మొదటి పుట్టినరోజు వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొని చిరంజీవి బాబు ని ఆశీర్వదించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య కాపునాడు ట్రెజరర్,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు. ఈ కార్యక్రమంలో ఎలుగుబంటి సాయిబాబా,ఎలుగుబంటి బూరయ్య,ఎలుగుబంటి దుర్గాప్రసాద్,నార్గని వీరబాబు, గొల్లపల్లి కిరణ్,నేతల అశోక్,పాలింగి వెంకట్,తాతపూడి కుమార్, గుబ్బల ప్రసాద్, వన్ టివి గంటా మధు, గంటా చరణ్ తదితరులు పాల్గొన్నారు.

### తెలుగు జాతి ఆత్మగౌరవ పతాకం, విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు,మహా నాయకుడు ఎన్టీఆర్ కు ఘన నివాళి అర్పించిన

త్రిపురాంతకం మాజీ మండల పార్టీ అధ్యక్షులు మోటకట్ల శ్రీనివాసరెడ్డి.



**త్రిపురాంతకం జనవరి 18 (అఖండ భూమి న్యూస్):** స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలు త్రిపురాంతకం టౌన్ లో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం మాజీ మండల పార్టీ అధ్యక్షులు మోటకట్ల శ్రీనివాస రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కారణజన్ముడు,యుగ పురుషుడు, పేదల పెన్నిధి, 'అన్న' నందమూరి తారక రామారావు గారి 30వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళులు అర్పిస్తున్నామని సినీ వినీలాకాశంలో ధృవతారగా వెలిగి, రాజకీయ కురుక్షేత్రంలో అజేయుడైన 'అన్న' ఎన్టీఆర్ తరతరాల చరిత్రను తిరగరాసిన ధీరోదాత్తుడని అభివర్ణించారు తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ఆకాశమంత ఎత్తులో నిలబెట్టేందుకు పోరాటం చేసిన ఆయన మనందరికీ ప్రాతఃస్మరణీయుడన్నారు కిలో రెండు రూపాయల బియ్యం, సామాజిక భద్రతా పింఛన్లు, పక్కా ఇళ్ల నిర్మాణం, రైతుకు విద్యుత్, మండల వ్యవస్థతో స్థానిక స్వపరిపాలన, ఆడబిడ్డలకు ఆస్తిలో హక్కు, రాయలసీమకు సాగు, తాగునీటి ప్రాజెక్టులు లాంటి అనితరసాధ్యమైన సంక్షేమ అభివృద్ధి పథకాలతో చరిత్ర గతిని మార్చిన ఆ మహనీయుడు మనకు ఆదర్శమని తెలిపారు ఈ కార్యక్రమంలో త్రిపురాంతకం మండల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ స్మరణలో 23వ సారి రక్తదానం చేసిన డా. దేశెట్టి శ్రీనివాసులు



**నందికొట్కూరు జనవరి 18 (అఖండ భూమి న్యూస్):** స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి 30వ వర్ధంతిని పురస్కరించుకొని నందికొట్కూరులోని లక్ష్మీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో మా గిత్త జయసూర్య అధ్యక్షతన మెగా రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ దేశెట్టి శ్రీనివాసులు ఎన్టీఆర్‌పై ఉన్న అపార అభిమానంతో ముందుకు వచ్చి మొదటిగా రక్తదానం చేసి 23వ సారి రక్తదానం చేసిన అరుదైన ఘనతను సాధించారు. ఆయన సేవా దృక్పథం, మానవతా విలువలు అందరి మన్ననలను పొందాయి. ఈ కార్యక్రమంలో మానవ సురేంద్రనాథ్ రెడ్డి సార్, మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి , పట్టణ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి మండల మరియు తాలూకా నాయకులు, కౌన్సిలర్లు, పార్టీ కార్యకర్తలు, నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు, బాలకృష్ణ అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించిన

ఎంఈఓ మల్లు. నాయక్, నేనావత్. అశోక్ నాయక్, అడ్వకేట్



**యర్రగొండపాలెం జనవరి 18 (అఖండ భూమి న్యూస్):** ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం..2026 నూతన సంవత్సరం ఆవిష్కరించిన. ఎంఈఓ 2 ఎస్ . మల్లు నాయక్ అడ్వకేట్ యన్. అశోక్ నాయక్ డాక్టర్ కే. బాను నాయక్ డీ. శ్రీను నాయక్ యన్. మోతిలాల్ నాయక్ డి. బస్సే నాయక్ జే.వెంకటేశ్వర్లు నాయక్ జె. తెల బాలు నాయక్ జే. హరీ నాయక్ డి పి కే . బాలు నాయక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ఎన్టీఆర్ వర్ధంతి ఘనంగా నిర్వహించిన నాతవరం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జనవరి 18 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నటసార్వభౌమ శ్రీ నందమూరి తారక రామారావు ముప్పయ్యవ వర్ధంతి నాచవరం బస్టాండ్ లో గల విగ్రహం వద్ద ఆదివారం ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా తాండ వ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ విచ్చేసి మండలంలో గల నాయకులతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయనకు ఘన నివాళు లర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం కోసం తెలుగుదేశం పార్టీ పుట్టిందని అన్న ఎన్టీఆర్ పేద మధ్యతరగతి బహుజనుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని అది నేటికీ అమలు జరుగుతుందని సామాన్యులకు ప్రభుత్వ పథకాల అందాలంటే అది ఒక తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాతవరం మండలం అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ మాజీ ఎంపీపీలు , పారుపల్లి కొండబాబు నేతలు విజయ్ కుమార్ కోఆపరేటివ్ బ్యాంక్ సొసైటీ అధ్యక్షులు అప్పిరెడ్డి మాణిక్యం అంకంరెడ్డి సన్యాసియా మాజీ ఎంపీటీసీ బంగారు సూరిబాబు మాజీ యూత్ అధ్యక్షులు శెట్టి లావ శెట్టి గోపిఇటం శెట్టి సీతారామమూర్తి తెలుగుదేశం పార్టీ నాతూరు గ్రామ అధ్యక్షులు పైల సూరిబాబు పారుపల్లి దాసు గొర్లి లావా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 340-జ జాతీయ రహదారిపై ప్రమాదాల ముప్పు ప్రాణాలు కాపాడాలని ప్రజల విజ్ఞప్తి

340-జ జాతీయ రహదారిపై డ్రమ్స్ ముప్పు...ప్రాణాల రక్షణకు తక్షణ చర్యలు అవసరం

సామాజిక కార్యకర్త గుజ్జుల గౌరీశ్వర నాయుడు

**నందికొట్కూరు జనవరి 18 (అఖండ భూమి న్యూస్):** డ్రమ్స్‌తో రోడ్డు భద్రతా? లేక ప్రాణాల ప్రమాదమా? 340-జ హైవేపై ప్రజల ఆవేదన గుజ్జుల గౌరీశ్వర నాయుడు ప్రమాదాల నివారణ పేరుతో ఏర్పాటు చేసిన డ్రమ్స్‌యే ప్రమాదాలకు కారణం నంద్యాల జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఆర్టీఓలు వెంటనే స్పందించాలని డిమాండ్ పిక్కిలి వెంకటేశ్వర్లు, సి.పి.ఐ.(ఎం.ఎల్.) లిబరేషన్ పార్టీ నేత నిర్మాణ లోపాలతో నిత్యం ప్రమాదాలు అధికారులు స్పందించకపోతే ప్రాణనష్టం మరింత పెరుగుతుందని హెచ్చరిక పిక్కిలి వెంకటేశ్వర్లు, సి.పి.ఐ.(ఎం.ఎల్.) లిబరేషన్ పార్టీ నాయకులు ప్రజల ప్రాణాలకు సంబంధించిన అత్యంత కీలకమైన అంశంగా 340-జ జాతీయ రహదారిపై నెలకొన్న ప్రమాదకర పరిస్థితి మారిందని స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల జాతీయ రహదారుల అధికారి సంస్థ (ఎన్ హెచ్ఐఏ) ఆధ్వర్యంలో ప్రారంభించిన 340-జ జాతీయ రహదారి అభివృద్ధికి ఒక ముందడుగుగా ప్రజలు స్వాగతించినప్పటికీ, ప్రస్తుతం అక్కడ అమలు చేస్తున్న భద్రతా ఏర్పాట్లు మాత్రం ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయని వారు పేర్కొంటున్నారు. ప్రమాదాలను నియంత్రించాలనే ఉద్దేశంతో



రహదారిపై కొన్ని కీలక ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన డ్రమ్స్‌నే ఇప్పుడు ప్రమాదాలకు ప్రధాన కారణంగా మారాయని స్థానికులు ఆరోపిస్తున్నారుఈ డ్రమ్స్ ఉన్న ప్రతి చోట తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, బైక్‌లు, కార్లతో పాటు భారీ వాహనాలు కూడా అదుపు తప్పి ఢీకొని ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు పెరుగుతున్నాయని తెలిపారు. ఇప్పటికే పలువురు అమాయకులు ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. ముఖ్యంగా రాత్రి సమయాల్లో వేగంగా వెళ్లే వాహనాలకు ఈ డ్రమ్స్ అకస్మాత్తుగా అడ్డంకులుగా మారుతున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్కడ సరైన లైటింగ్, రిఫ్లెక్టర్లు, హెచ్చరిక బోర్డులు లేకపోవడం పరిస్థితిని మరింత ప్రమాదకరంగా మారుస్తోందని వారు తెలిపారు. శాస్త్రీయ ప్రమాణాలకు విరుద్ధంగా ఈ విధమైన ఏర్పాట్లు చేయడం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటమేనని విమర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో నంద్యాల జిల్లా కలెక్టర్, జిల్లా పోలీసు సూపరింటెండెంట్, రవాణా శాఖ అధికారి (ఆర్టీఓ)తో పాటు సంబంధిత జాతీయ రహదారి అధికారులు వెంటనే స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు గట్టిగా కోరుతున్నారు. ప్రమాదాలకు కారణమవుతున్న డ్రమ్స్‌ను తొలగించి, వాటి స్థానంలో ప్రమాణాలకు అనుగుణమైన క్రాష్ బారియర్లు ఏర్పాటు చేయాలని, స్పష్టమైన సైన్ బోర్డులు, రిఫ్లెక్టర్లు, తగిన లైటింగ్ ఏర్పాటు చేసి రహదారి భద్రతను మెరుగుపరచాలని డిమాండ్ చేస్తున్నారు. అభివృద్ధి అంటే ప్రాణాల బలి కాదని, రోడ్డు భద్రతే మొదటి ప్రాధాన్యత కావాలని ప్రజలు స్పష్టం చేస్తున్నారు. ఇది హెచ్చరిక కాదని, ప్రజల తరఫున చేస్తున్న మనవిగా అధికారులు భావించి, మరిన్ని ప్రాణాలు పోకముందే తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇప్పుడే సరైన నిర్ణయాలు తీసుకుంటే రేపటి ప్రాణనష్టాలను అడ్డుకోవచ్చని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈకార్యక్రమంలో సి.పి.ఐ.(ఎం.ఎల్.) లిబరేషన్ పార్టీ నందికొట్కూరు మండల కార్యదర్శి కాటేపోగు సామన్న పాల్గొన్నారు.

# భక్త జన సంద్రంగా శ్రీరామ కొండ

ఆదివారం అమావాస్య శ్రీరామ పాద దర్శనం..


కొండకు వచ్చిన వేలాది భక్తులు

తారక మంత్రంతో పులకరించిన శ్రీ రామ కొండ





**కోయిలకొండ. జనవరి 18 (అఖండ భూమి న్యూస్):** మహిమాన్వితమైన శ్రీ రామ కొండ క్షేత్రానికి ఆదివారం అమావాస్య సందర్భంగా భక్తజన సంద్రం పోటెత్తింది. ఆదివారం ఉదయం 2 గంటల నుండి సాయంత్రం వరకు దాదాపు 50 వేల మందికి పైగా భక్తులు రాష్ట్ర నన్ను మూలల నుండి తరలివచ్చి శ్రీరామ పాదాన్ని దర్శించుకోవడం జరిగింది. రామనామ తారక మంత్రాన్ని పఠిస్తూ భక్తులు పరవశించిపోయారు. ఉదయం కొండ పై గల శ్రీ రామ పాదానికి అర్చకులు వై రఘు రామాచారి, డి ఎం రాఘవేంద్రరావు లు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. శ్రీరామ పాదానికి ఉదయం పంచామృత అభిషేకము ,సహస్రనామార్చన, మరియు నైవేద్యం ,మహా మంగళహారతి, పూజా కార్యక్రమాలను కొనసాగించడం జరిగింది. ఉదయం నుండి మహిమాన్వితమైన శ్రీరామ కొండపైకి ఈ సందర్భంగ కొండపైకి చేరుకుని శ్రీ రామ పాదాలు దర్శించుకుంటే కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం .రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన భక్తులు కొండపైకి వ్యయప్రయాసలతో చేరుకొని స్వామి పుష్కరిణిలో స్నానమాచరించి శ్రీరామ పాదాన్ని దర్శించుకోవడం జరిగింది. కొండ కింది నుండి కొండ పై భాగం వరకు వందల సంఖ్యలో దుకాణాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వివిధ గ్రామాల భక్తులు అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగించారు.కొండ పైనుండి కింది వరకు వివిధ రకాల వన మూలికలు అమ్మకాలు కొనసాగించడం తో భక్తులు తమ వెంట తీసుకొని వెళ్లడం జరిగింది. శ్రీరామకొండ చైర్మన్ రవీందర్ రెడ్డి నవోదయ విద్యాసంస్థల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలను కొనసాగించడం జరిగింది. కోయిలకొండ సీఐ గాంధీ నాయక్,ఎస్సై తిరుప్పాజీ తోపాటు హన్వాడ, మహమ్మదాబాద్, మహబూబ్ నగర్ పోలీసు సిబ్బంది శ్రీరామకొండ భక్తులకు ఎలాంటి అవ్వాల్సిన సంఘటన జరగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించి, దర్శనం అయ్యేలా చూశారు. గ్రామపంచాయతీ సిబ్బందితో పరిశుద్ధ పనులకు శ్రీకారం చుట్టారు. కోయిల్ కొండ సర్పంచ్ సుజాత ఆనంద్, కార్యదర్శి సిబ్బంది కొండ పైకి భక్తులకు త్రాగునీరు వసతి కల్పించారు. నవోదయ హాస్పిటల్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించడం జరిగింది. జిల్లా లోని వివిధ పార్టీ ల నాయకులు





శ్రీరామ పాదాన్ని దర్శించుకోవడం జరిగింది.కార్యక్రమంలో దేవాలయ కార్యకర్తలు బి వెంకటనారాయణ, జీనిగేరి మనోజ్,లక్ష్మయ్య, రాములు, శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి అభివృద్ధికి నా తుదిశ్వాస వరకు పాటుపడతా



రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు సలహాదారు షబ్బీర్ అలీ..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 18 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి ప్రజల దాహార్తిని తీర్చడం కోసం గతంలోనే 120 కిలోమీటర్ల దూరం నుండి గోదావరి జలాలను తీసుకువచ్చాను. కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆ వ్యవస్థను నిర్వీర్యం చేసి మళ్లీ కామారెడ్డికి నీటి కష్టాలు తెచ్చింది" అని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ విమర్శించారు. ఆదివారం కామారెడ్డి పట్టణంలోని 15వ వార్డులో రూ. 1.35 కోట్లతో సీసీ రోడ్లు, పార్కు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో షబ్బీర్ అలీ గారు మాట్లాడుతూ కామారెడ్డికి 25 ఏళ్ల వరకు నీటి కష్టాలు రాకుండా నేను ఎంతో కష్టపడి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమృత్ పథకం కింద రూ. 200 కోట్లు మంజూరు చేయించామని, దీనివల్ల రాబోయే 25 ఏళ్ల వరకు కామారెడ్డి పట్టణానికి తాగునీటి ఇబ్బందులు ఉండవని షబ్బీర్ అలీ స్పష్టం చేశారు. తాను ఎప్పుడూ పేరు కోసం పనిచేయలేదని, ప్రజల కష్టాలు తీర్చడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రోటోకాల్ రాజకీయాలపై విమర్శలు స్థానిక ఎమ్మెల్యే రమణారెడ్డిపై షబ్బీర్ అలీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గడిచిన రెండేళ్లుగా ఎమ్మెల్యే సహకారం కోసం వేచి చూశాను. కానీ ఆయనకు అభివృద్ధి కంటే ప్రోటోకాల్‌పైనే ఎక్కువ ధ్యాస ఉంది. అభివృద్ధి జరుగుతున్న చోట 14 గ్రామాలపై విజిలెన్స్ విచారణకు ఫిర్యాదు చేయడం ఆయన వైఖరికి నిదర్శనం" అని మండిపడ్డారు. అధికారులు శంకుస్థాపనల కోసం సమయం అడిగితే మహారాష్ట్ర, ఢిల్లీలో ఉన్నానని చెబుతూ కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. కొడంగల్‌తో సమానంగా నిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి, ఆయన నియోజకవర్గం కొడంగల్‌కు ఇచ్చే నిధుల్లో సగం అయినా కామారెడ్డికి ఇవ్వాలని కోరానని, దానికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి కొడంగల్‌తో సమానంగా నిధులు ఇస్తామని హామీ ఇచ్చారని షబ్బీర్ అలీ వెల్లడించారు.

**ప్రస్తుత అభివృద్ధి పనుల వివరాలు:**

ఇందిరా గాంధీ స్టేడియం: రూ. 9 కోట్లతో ఆధునీకరణ.

వార్డుల అభివృద్ధి: పట్టణంలోని ప్రతి వార్డుకు రూ. 50 లక్షల చొప్పున మొత్తం రూ. 26 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పార్కుల నిర్మాణం.

15వ వార్డు: రూ. 1.35 కోట్లతో ప్రత్యేక అభివృద్ధి పనులు. ఈరోజు ప్రారంభం ఇచ్చామని అన్నారు అభివృద్ధి చేసేవారికే పట్టం కట్టండి "ఇక్కడ ప్రజలు మాజీ సీఎం కేసీఆర్‌ను ఓడించారు, ప్రస్తుత సీఎంను మూడో స్థానంలో నిలిపారు. కానీ అభివృద్ధి మాత్రం ఆగదు. శిలాఫలకాలు వేయనివ్వకపోయినా, అడ్డంకులు సృష్టించినా కామారెడ్డిని అభివృద్ధి చేసి తీరుతా" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేసే వారికే ఓటు వేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. నిజామాబాద్ ఇన్‌ఛార్జ్ పదవిలో ఉన్నప్పటికీ, తన సొంత గడ్డ అయిన కామారెడ్డి అభివృద్ధి కోసం నిరంతరం తాపత్రయపడతానని షబ్బీర్ అలీ పునరుద్ఘాటించారు.

# విద్యా వ్యవస్థ బలోపేతమే రేవంత్ సర్కార్ లక్ష్యం..!







రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీగ..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 18 (అఖండ భూమి న్యూస్):** ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ హయాంలోనే విద్యా రంగానికి పునాదులు పడ్డాయని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే బాటలో విద్యా వ్యవస్థను పటిష్ట పరుస్తుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ అన్నారు. కామారెడ్డి పట్టణంలోని డైరీ టెక్నాలజీ కాలేజీలో రూ. 35 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ. గత పదేళ్ల పాలనపై విమర్శలు గుప్పించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఉమ్మడి రాష్ట్రంలో రెండే రెండు డైరీ కాలేజీలు మంజూరయ్యాయని ఆయన గుర్తు చేశారు. అందులో ఒకటి కామారెడ్డిలో కాగా, రెండోది తిరుపతిలో ఏర్పాటైందని తెలిపారు. పశుసంవర్ధక శాఖ మరియు పాల ఉత్పత్తి రంగంలో నిపుణులను తయారు చేయడంలో ఈ కళాశాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. గత పదేళ్లలో అభివృద్ధి శూన్యం గత పదేళ్ల ప్రభుత్వ పాలనలో విద్యా రంగాన్ని మరియు ఉన్నత విద్యా సంస్థలను పూర్తిగా విస్మరించారని షబ్బీర్ అలీ విమర్శించారు. కామారెడ్డి డైరీ కాలేజీ అభివృద్ధి కోసం గత ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏడాది నుంచే పీజీ కోర్సు ప్రారంభం డైరీ టెక్నాలజీ కాలేజీలో పీజీ (పోస్ట్ గ్రాడ్యుయేషన్) కోర్సును తీసుకురావడానికి ముఖ్యమంత్రితో చర్చలు జరుపుతామని హామీ ఇచ్చారు. రాబోయే విద్యా సంవత్సరం నుండే తరగతులు ప్రారంభమయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకుంటామని స్పష్టం చేశారు. మౌలిక సదుపాయాల కల్పన కళాశాల ఆవరణలో విద్యార్థులకు, సిబ్బందికి ఇబ్బందులు కలగకుండా రూ. 35 లక్షలతో సిసి రోడ్ల పనులకు శ్రీకారం చుట్టామని, రానున్న రోజుల్లో మరిన్ని నిధులతో కళాశాలను అభివృద్ధి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకే కృషి చేస్తుంది. కామారెడ్డి డైరీ టెక్నాలజీ కళాశాలను రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన విద్యా సంస్థగా తీర్చిదిద్దుతాం అని మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

అఖండ భూమి

సోమవారం 19-01-2026

# ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డితో ఎమ్మెల్యే మదన్ మోహన్ భేటీ..!

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 18 (అఖండ భూమి న్యూస్):** ఎల్లారెడ్డి శాసనసభ నియోజకవర్గ అభివృద్ధి కోసం శాసనసభ్యులు మదన్ మోహన్ , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రికి వినతిపత్రాలు సమర్పించారు. కాళేశ్వరం 22 ప్యాకేజీ కింద నాలుగు రిజర్వాయర్ల నిర్మాణానికి పరిపాలనా అనుమతులు మంజూరు చేయాలని శాసనసభ్యులు వినతిపత్రం అందజేశారు. అలాగే పాఠశాలల మౌలిక వసతుల అభివృద్ధి కోసం (బాలురు, బాలికల కోసం మరుగుదొడ్లు, అదనపు తరగతి గదుల నిర్మాణం, ప్రహరీ గోడలు, వంటశాల షెడ్ల నిర్మాణం) నిధులు మంజూరు చేయాలని కోరారు. వరద ప్రభావిత ప్రాంతమైన కేవైసీ రోడ్డుపై హై లెవల్ బ్రిడ్జీల నిర్మాణానికి, గాంధారి , తాడ్వాయి, మినీ స్టేడియంల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కూడా



ముఖ్యమంత్రికి శాసనసభ్యులు వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి ప్రజలు, రైతుల తరఫున శాసనసభ్యులు , పోచారం ప్రాజెక్ట్ , నాగన్న మెట్ల భవి పర్యాటక ప్రాంతాల మౌలిక వసతుల అభివృద్ధికి రూ.5 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు, నాగిరెడ్డిపేట మండలం మల్తుమెద గ్రామంలో రూ.15 కోట్ల వ్యయంతో 20,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గోదాం నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు,నిజాంసాగర్ బ్యాక్ వాటర్స్ ఫోర్‌షోర్ అడవుల క్లియరెన్స్‌కు రూ.2 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు,నాగిరెడ్డిపేట తండూర్‌లోని త్రిలింగ రామేశ్వర స్వామి ఆలయ పునరుద్ధరణకు రూ.77 లక్షల నిధులు మంజూరు చేసినందుకుగౌరవ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. శాసనసభ్యులు సమర్పించిన అన్ని వినతిపత్రాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి, ఎల్లారెడ్డి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

# డబ్బును ప్రేమించే రుగ్మతే సమాజ విచ్ఛినానికి కారణం : ప్రత్తిపాటి



నాటకాలు, నాటికల ప్రదర్శనతో కళాపరిషత్ లు, కళాకారులు ప్రజల మనసుల్లో మార్పుకోసం శ్రమిస్తున్నారు...



**చిలకలూరిపేట జనవరి 18 (అఖండ భూమి న్యూస్):** డబ్బును, ఇతర సౌఖ్యాలను ప్రేమించే మందులు లేని ఒకరకమైన రుగ్మతే సమాజ విచ్ఛిన్నానికి కారణమని, సమాజహితం కోసం నాటక రంగాలు, కళా పరిషత్ లు, కళాకారులు తమవంతు కృషి చేయడం నిజంగా అభినందనీయమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఎన్టీఆర్ కళాపరిషత్, ఆంధ్రప్రదేశ్ సృజనాత్మక సంస్కృతి విభాగం ఆధ్వర్యంలో అనంతవరంలో ప్రదర్శిస్తున్న నాటికలు తిలకించిన ఆయన, కళాకారులు, నిర్వాహకుల్ని సన్మానించిన అనంతరం కళాభిమానులు, ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.సాంకేతిక పరిజ్ఞానం శ్రుతి మించితే మనిషి మనుగడకే ప్రమాదమని, తెలుగు చరిత్ర మూలాలను ఎవరూ మరిచిపోకూడదని ప్రత్తిపాటి హితవుపలికారు. చిన్నపిల్లలు ఎక్కువగా మొబైల్ వినియోగానికి బానిసలైపోతున్నారని, వారికి పుస్తకాలు, తెలుగు నాటకాల్ని పరిచయం చేయడంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. టీవీలు, సినిమా, ముఖ్యంగా ఓటీటీ ఫ్లాట్ ఫామ్స్ వచ్చాక నాటకాలకు ఆదరణ తగ్గిపోవడం చింతించాల్సిన అంశమన్నారు. సమాజ శ్రేయస్సును కాంక్షించే నాటికలు, నాటకాలు, వాటిని ప్రదర్శించే గొప్ప కళాకారాలు ఉన్నంతకాలం ఎప్పటికీ నాటకరంగానికి ముగింపు ఉండదన్నారు. మమ్మల్నీ బ్రతకనివ్వండి.. ఇది అతని సంతకం నాటకాలను తిలకించిన ప్రత్తిపాటి.. మంచి సందేశంతో కూడిన పాత్రల చిత్రీకరణ ఆకట్టుకుందన్నారు. కళాకారులు, నాటకాలను బతికించేందుకు తన వంతు కృషి చేస్తున్న యడ్లపాడుకు చెందిన ముత్తవరపు సురేశ్ బాబును ప్రత్తిపాటి ఎన్టీఆర్ పురస్కార గ్రహీత అవార్డుతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే, ముత్తవరపు సురేశ్ బాబుకు ఎన్టీఆర్ స్మారక నాణెం బహూకరించి, అభినందించారు. కార్యక్రమంలో నిర్వాహకులు కందిమల్ల సాంబశివరావు, గుదే పాండురంగారావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుచిత్ర, గుదే, సినీ నటులు గోపరాజు రమణ, టీడీపీ నాయకులు గట్టినేని రమేష్, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేసిన యుగపురుషుడు ఎన్టీఆర్ : ప్రత్తిపాటి

ప్రజాకర్షక పథకాలతో తెలుగువారి హృదయాల్లో సుస్థిరస్థానం సంపాదించిన ధీరోధాత్తుడు ఎన్టీఆర్ : ఎమ్మెల్యే ప్రత్తిపాటి, ఎంపీ లావు.

**చిలకలూరిపేట జనవరి 18 (అఖండ భూమి న్యూస్):** ఎన్టీఆర్ అంటే కేవలం వ్యక్తి కాదని, ఆయనొక మహాశక్తి అని, టీడీపీ ఆవిర్భావంతో ఆయనకు ముందు, తర్వాత అనేంతలా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను ఆ యుగపురుషుడు ప్రభావితం చేశాడని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు తెలిపారు. సామాజిక సంస్కరణలతో పాటు, అనేక ప్రజాకర్షక పథకాలతో తెలుగువారి హృదయాల్లో సుస్థిరస్థానం సంపాదించిన గొప్ప ధీరోధాత్తుడు ఎన్టీఆర్ అని ఎమ్మెల్యే, ఎంపీలు కొనియాడారు.

**అన్నదాన శిబిరాలు ప్రారంభించిన ప్రత్తిపాటి....**

ఎన్టీఆర్ 30వ వర్థంతిని పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోని ఎన్.ఆర్.టీ కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే, ఎంపీ ఘన నివాళులు అర్పించి, అన్నదానాన్ని ప్రారంభించి, స్వయంగా ప్రజలకు ఆహారపదార్థాలు వడ్డించారు. ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ.. అన్నగా తెలుగువారి గుండెల్లో చెరగని ముద్ర వేసిన ఎన్టీఆర్ నిజంగా కారణజన్ముడన్నారు. అఖిల భారతావని మెచ్చేలా ఆయన సాగించిన సుపరిపాలన, చేపట్టిన పాలనా సంస్కరణలు నేటికీ ఎందరో రాజకీయనాయకులకు దిక్సూచిగా నిలిచాయ,న్నారు. ఎన్. ఆర్.టీ కూడలిలోని విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం ప్రత్తిపాటి స్థానిక కూటమినాయకులతో కలిసి అడ్డరోడ్డు వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి, 26, 27, కళామంధీర్ సెంటర్, 32 భావనఋషి నగర, 34,35 వార్డులు సుగాలీకాలనీ, 7వ వార్డు, పసుమర్రు,గోరంట్లవారిపాలెం, నాగభైరువారిపాలెం గ్రామాల్లోని ఎన్టీఆర్ విగ్రహాలకు నివాళులు అర్పించారు. 7 వ



వార్డులో నిర్వహించిన వర్ధంతి సందర్భంగా ప్రత్తిపాటి 300మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఎన్.ఆర్.టీ కూడలిలోని మోటార్ మెకానిక్స్ వర్కర్లు, చిరు వ్యాపారులు ఏర్పాటుచేసిన అన్నదానాన్ని ప్రత్తిపాటి ప్రారంభించారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి





**చిలకలూరిపేట జనవరి 18( అఖండ భూమి న్యూస్):** వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్యసేవల నిమిత్తం ప్రభుత్వం నుంచి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం.ఆర్.ఎఫ్) నగదు చెక్కుల్ని మాజీమంత్రి ప్రత్తిపాటి స్వయంగా లబ్ధిదారులకు, వారి కుటుంబసభ్యులకు అందించారు. చిలకలూరిపేట పట్టణంలోని స్థానిక క్యాంపు కార్యాలయంలో 57 మందికి రూ.22.55 లక్షల విలువైన నగదు చెక్కుల్ని ఆయన స్వయంగా అందించారు. చెక్కుల తీసుకున్నవారితో మాట్లాడిన ప్రత్తిపాటి.. అనారోగ్య సమస్యలతో ఎవరూ ఎలాంటి ఇబ్బందులు పడటానికి వీల్లేదని, ప్రజల ఆరోగ్య రక్షణకు ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమిప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు.కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ఎన్టీఆర్30వ వర్ధంతి: కుక్కునూరు మండలంలో టిడిపి పార్టీ ఘన నివాళులర్పించారు.



**ఏలూరు జిల్లా కుక్కునూరు జనవరి 18 (అఖండ భూమి న్యూస్):** కుక్కునూరు మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ కుకునూరు మండల అధ్యక్షులు శ్రీములిశెట్టి నాగేశ్వరరావు గారు ( నాగు) ఆధ్వర్యంలో ఎన్టీ రామారావు గారి 30వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కుక్కునూరు మెయిన్ సెంటర్ నుండి ర్యాలీగా బయలుదేరి పాత రామాలయం వద్ద టీడీపీ జెండాను ఆవిష్కరించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి దండలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఆయన సేవలను పార్టీ నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమ కార్యక్రమం అనంతరం కుకునూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నాగేశ్వరావు గారి ఇంటి వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.పేదలు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వర్ధంతి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎన్టీఆర్ స్మరణలో 23వ సారి రక్తదానం చేసిన డా. దేశెట్టి శ్రీనివాసులు

**నందికొట్కూరు జనవరి 18 (అఖండ భూమి న్యూస్):** స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి 30వ వర్ధంతిని పురస్కరించుకొని నందికొట్కూరులోని లక్ష్మీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో ముఖ్య అతిథిగానందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య అధ్యక్షతన మెగా రక్తదాన శిబిరం ఘనంగా



నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ దేశెట్టి శ్రీనివాసులు ఎన్టీఆర్‌పై ఉన్న అపార అభిమానంతో ముందుకు వచ్చి మొదటిగా రక్తదానం చేసి 23వ సారి రక్తదానం చేసిన అరుదైన ఘనతను సాధించారు. ఆయన సేవా దృక్పథం, మానవతా విలువలు అందరి మన్ననలను పొందాయి. ఈ కార్యక్రమంలో మానవ సురేంద్రనాథ్ రెడ్డి సార్, మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి , పట్టణ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి మండల మరియు తాలూకా నాయకులు, కౌన్సిలర్లు, పార్టీ కార్యకర్తలు, నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు, బాలకృష్ణ అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు


# మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన తెలుగుదేశం నాయకులు

ముఖ్య అతిథిగా ఏపీ ఈడబ్ల్యూ ఐడీసీ రాష్ట్ర డైరెక్టర్ గంజాయి. నాగముని...



**నందికొట్కూరుం జనవరి 18 (అఖండ భూమి న్యూస్):** ఓర్వకలు మండలం సొసైటీ ఆఫీస్ దగ్గర ఎన్టీ రామారావు వర్ధంతి సందర్భంగా టిడిపి నాయకులు అందరూ కలిసి ఎన్. టి. రామారావు కు ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా వచ్చిన ఏపీఈ డబ్ల్యుడిసి రాష్ట్ర డైరెక్టర్ గంజాయి. నాగముని మాట్లాడుతూ తెలుగు ప్రజల కోసం,తెలుగు జాతి కోసం, మరిముఖ్యంగా మహిళల కోసం, ఎంతో కృషిచేసిన వ్యక్తి మన అన్న, నందమూరి తారక.రామారావు అంతేకాకుండా తెలుగోడి సత్తా దేశం మొత్తం గర్వించదగ్గ గొప్పప్రజా నాయకుడు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక.రామారావు అంటూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఓర్వకల్ మండల అధ్యక్షుడు నాగిరెడ్డి, గోవిందరెడ్డి, గుట్టపాడు సర్పంచ్ మోహన్ రెడ్డి, సొసైటీ చైర్మన్ సుధాకర్ అయ్యా కన్నమడకల టిడిపి నాయకులు అభిమానులు, తదితరులు,అందరూ కలిసి వర్ధంతి జయప్రదం చేసినారు.

# చింతలూరు నూకాంబిక అమ్మవారి ఆలయానికి లక్ష రూపాయల భారీ విరాళం



**ఆలమూరు, జనవరి 18(అఖండ భూమి న్యూస్):** చింతలూరు నూకాంబిక అమ్మవారి ఆలయానికి రాయవరం మండలం పసలపూడి గ్రామానికి చెందిన సత్తి వీర రాఘవరెడ్డి దంపతులు రూ. 1,01,116లు భారీ విరాళం అందజేశారు. ఇటీవల కాలంలో ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనుల నిమిత్తం ఆలయ అభివృద్ధిలో తన వంతు భాగంగా ఈ విరాళాన్ని వీర రాఘవరెడ్డి దంపతులు ఆదివారం ఆలయం కార్యనిర్వహణాధికారి వుండవల్లి వీర్రాజు చౌదరి, ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ వీరి అప్పారావు కు అందజేశారు. విరాళం అందించిన వీర రాఘవరెడ్డి దంపతులకు అమ్మవారి చిత్రపటాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ వైట్ల శేషుబాబు, గన్ని వెంకట్రావు, గన్ని సూరిబాబు, దొమ్మేటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిలో ఇద్దరు విద్యార్థులకు బంగారు పతకాలు

– జనగామ గ్రామానికి గర్వకారణం





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 18 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా, బీబీపేట మండలంలోని జనగామ గ్రామానికి చెందిన విద్యార్థులు డాకురు నిక్షిత, కుమ్మరి ధనుష్ కుమార్ రాష్ట్రస్థాయిలో నిర్వహించిన తెలంగాణ స్టేట్ కరాటే సెలక్షన్స్‌లో ప్రతిభ కనబర్చి బంగారు పతకాలు సాధించారు. ఈ విజయంతో వారు వచ్చే ఏప్రిల్ నెలలో ముంబైలో జరగనున్న నేషనల్ లెవెల్ పోటీలకు ఎంపికయ్యారని గ్రాండ్ మాస్టర్ కామిండ్ల రాజయ్య తెలిపారు. విద్యార్థుల ఈ ఘన విజయంలో కోచ్‌లు కేకే స్వామి, కోచ్ చింటూ వారి శిక్షణ కీలకంగా నిలిచిందని పేర్కొన్నారు. జనగామ గ్రామం పేరు రాష్ట్రస్థాయిలో వెలుగొందేలా చేసిన విద్యార్థులను గ్రామస్తులు, క్రీడాభిమానులు అభినందించారు.

# శ్రీ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతిలో పాల్గొన్న

– మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు



**దమ్మపేట, జనవరి 18 (అఖండ భూమి న్యూస్):** మాజీ ముఖ్యమంత్రి వర్యులు ,విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు ,తెలుగుతేజం, అన్న కి,శే నందమూరి రామారావు 30వ వర్ధంతిని స్మరించుకుంటూ నేడు దమ్మపేట మండల కేంద్రంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద దివంగత నేత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించిన బూర్గంపహాడ్,అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే,తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ట్రైకార్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలుగుజాతికీ, తెలుగుభాషకూ దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన వ్యక్తి ఎన్టీఆర్.గిరిజన బడుగు బలహీన వర్గాలకు లక్షలాదిగా ఇళ్ళు కట్టించిన గొప్పతనం అతనికి దక్కింది అన్నారు.రెండు రూపాయలకే కిలో బియ్యం వాగ్దానం చేసి,ఎన్నో ఆర్థిక ఇబ్బందులకు ఓర్చి,తన వాగ్దానాన్ని నిలబెట్టుకున్నారు. కొన్ని సాహసోపేత నిర్ణయాలలో భాగంగా చూస్తే మహిళలకు ఆస్తి హక్కు,వెనుకబడినకులాల వారికి రిజర్వేషన్లు,పురోహితులుగా ఎవరైనా ఉండవచ్చుననే అంశం రామారావుగారికి బాబాల, మాతల పిచ్చి లేదు. దేవునిపట్ల భక్తి ఉంది. బుద్ధునిపట్ల అపార గౌరవమున్నది. ఎన్టీఆర్ గిరిజన బడుగు బలహీన వర్గాల వారికి ఆశాకిరణం లాగ కనిపించారు అన్నారు.. ఈ కార్యక్రమంలో గొట్టిపాటి సత్యం,మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు,వెంకట రామారావు,ఆలపాటి రామచంద్ర ప్రసాద్, కెవి.రావు గంగాధర్ రావు,భద్రం, మోహన్,శీను, గోపి,గోరె తదితరులు పాల్గొన్నారు..

# కటిక మల్లేశ్వర స్వామి ని దర్శించుకున్న మాజీ జెడ్పిటిసి తీగల



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 19. (అఖండ భూమి న్యూస్);** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని గుండ్ల చెరువు సమీపంలో గల కాటికే మల్లేశ్వర స్వామినీ మాజీ జెడ్పిటిసి సభ్యులు తీగల తిరుమల గౌడ్ ఆదివారం దర్శించుకున్నారు. ఆలయంలో పేద బ్రాహ్మణుల ప్రత్యేక పూజలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు. తన కోరుకున్న కోరికలను తీర్చాలని ఆయన వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సీతారాం మధు, కదిర గోపాల్ రెడ్డిలు పాల్గొన్నారు.

# రూ.5 వేలతో ఆశపెట్టి.. ఐటీ ఉద్యోగి నుంచి రూ.2.9 కోట్లు స్వాహా

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి! జనవరి 18 (అఖండ భూమి న్యూస్):** హైదరాబాద్‌లోని శేరిలింగంపల్లికి చెందిన ఒక సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని సైబర్ నేరగాళ్లు మోసం చేశారు. గతేడాది నవంబరు 12న వాట్సాప్‌లో వచ్చిన లింకు ద్వారా స్టాక్ మార్కెట్ పెట్టుబడుల సలహాలు ఇచ్చే గ్రూపులో చేరిన బాధితుడు, అనిల్ గోయల్ అనే వ్యక్తి చెప్పినట్లుగా యాప్ డౌన్‌లోడ్



చేసుకున్నాడు. 300 శాతం లాభాల ఆశతో మొదట రూ.50 వేలు పెట్టుబడి పెట్టి, ఆ తర్వాత మొత్తం రూ.2.9 కోట్లు బదిలీ చేశాడు. యాప్‌లో రూ.3.47 కోట్లు కనిపించినా, డబ్బును విత్‌డ్రా చేసుకోలేక మోసపోయానని గ్రహించి సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించాడు.

# ఏప్రిల్ 1 నుంచి టోల్ ప్లాజాలలో నగదు చెల్లింపులు బంద్..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 18 (అఖండ భూమి న్యూస్):** కేంద్రం కొత్త రూల్ భారతదేశంలో టోల్ విధానంలో మార్పులు చేస్తూ, ఏప్రిల్ 1 నుంచి జాతీయ రహదారి టోల్ ప్లాజాలలో నగదు చెల్లింపులను పూర్తిగా నిషేధించాలని కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. టోల్ గేట్ వద్ద వేచి ఉండే సమయాన్ని తగ్గించడానికి, ప్రయాణాన్ని క్రమబద్ధీకరించడానికి ఈ చర్యలు తీసుకుంటున్నారు. ప్రయాణికులు టోల్లు చెల్లించడానికి ఫాస్ట్యాగ్ లేదా యూపీఐను మాత్రమే ఉపయోగించాల్సి ఉంటుంది. ఈ కొత్త నియమం అమలులోకి వచ్చిన తర్వాత వేగవంతమైన ప్రయాణం, ఇంధన ఆదా, మరియు లావాదేవీలలో పారదర్శకత పెరుగుతుందని భావిస్తున్నారు.

# గంజాయితో యువత భవిష్యత్తును నాశనం.

ఎస్.ఐ. సాయిరాం పడాల్.



**జి.మాడుగుల, జనవరి 18 (అఖండ భూమి న్యూస్):** గంజాయితో యువత భవిష్యత్తు నాశనం అవుతుందని ఎస్ఐ సాయిరాం పాడాల్ తెలిపారు. జి. మాడుగుల మండలంలోని కుంబిడిసింగి గ్రామంలో గంజాయి సేవించడం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఏ పి ఎస్పీ బృందంతో కలిసి గ్రామాన్ని సందర్శించిన పోలీసులు గ్రామస్థులతో ముఖాముఖి చర్చలు నిర్వహించి, మత్తు పదార్థాల దుష్ప్రభావాలను వివరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సాయిరాం పడాల్ మాట్లాడుతూ గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడితే ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు చదువు, ఉపాధి, కుటుంబ జీవితం పూర్తిగా దెబ్బతింటుందని హెచ్చరించారు. మత్తుకు బానిసైన వ్యక్తి నేరాల వైపు మళ్లే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని, దీంతో కుటుంబ సభ్యులు తీవ్ర మానసిక వేదనకు గురవుతారని తెలిపారు. అలాగే మద్యం సేవించడం వల్ల కలిగే ప్రమాదాలు, మత్తు పదార్థాల వల్ల యువత దారి తప్పి సమాజానికి భారం అవుతున్న పరిస్థితులను వివరించారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయం, వినియోగం చట్టరీత్యా నేరమని, దీనిలో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఇదే సందర్భంగా పోలీసులు సైబర్ నేరాలు, నకిలీ ఏ పి కె ఫైళ్ల ద్వారా మోసాలు, మహిళలు--పిల్లలపై నేరాల నివారణ, శక్తి యాప్ వినియోగం, అలాగే విద్య ప్రాధాన్యం, రోడ్డు భద్రతా నియమాలుపై కూడా అవగాహన కల్పించారు. కార్యక్రమం అనంతరం గ్రామ యువతను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచి క్రీడల వైపు మళ్లించాలనే ఉద్దేశంతో వాలీబాల్ కిట్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, పోలీసుల చర్యను అభినందించారు.

# ఎన్ టీ ఆర్ 30వ వర్ధంతి



**జి.మాడుగుల, జనవరి 18 (అఖండ భూమి న్యూస్):** జి. మాడుగుల మండలంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వంతల కొండలరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలుగుదేశం పార్టీ స్థాపకులు నటరత్న ,నటసౌరభౌమ పద్మశ్రీ, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్, స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి 30వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఘనంగా ఆయన చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాలు, హరిజన, గిరిజన వర్గాల అభ్యున్నతి కోసం వారి బాగోగుల కోసం వారి ఉన్నతి కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం 1982 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీని స్థాపించి తొమ్మిది నెలల కాలంలోనే అధికారంలోకి వచ్చి రాష్ట్ర దశా దిశను మార్చిన గొప్ప నాయకుడు గొప్ప నాయకుడు ఎన్టీ రామారావు అని అన్నారు. ఆయన ప్రజల కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ ,అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తూ అన్ని రంగాల్లో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉండేలా చేశారని అటువంటి మహా నాయకుడు భౌతికంగా లేకపోయినా అతను చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ .చిట్టిబాబు, పి.ఎ.సి.ఎస్ .బ్యాంక్ డైరెక్టర్ కిముడు కళ్యాణం ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్. నాగబ్బాయి, సీనియర్ నాయకులు పి.భీం బాబు ,జి. రెడ్డి బాబు, ఎం. లక్ష్మారావు, ఎం. నారాయణ రాజు, ఏం సింహాచలం, కె.వి.ఎస్.ప్రసాద్ , ఎం. అప్పారావు, సూర్య కుమార్, ఆర్ఎంపీ డాక్టర్ రామమూర్తి మరియు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కారణ జన్ముడు ఎన్టీఆర్ : ఎమ్మెల్యే దాట్ల



**కాట్రేనికోన జనవరి 18 (అఖండ భూమి న్యూస్):** మాజీ ముఖ్యమంత్రి సినీనటుడు నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా చెయ్యేరు అగ్రహారంలో ఆయన విగ్రహానికి ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ కారణజన్ముడని అన్నారు. అటు సినీ రంగంలో గానీ ఇటు రాజకీయ రంగంలో గానీ ఆయన ఎన్నో సంచలనాలు సృష్టించారని పేర్కొన్నారు. అనంతరం వృద్ధులకు దుప్పట్లు,పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చెల్లి వివేకానంద,నడింపల్లి సుబ్బరాజు, ఆకాశం శ్రీనివాస్ , త్సవట పల్లి నాగేంద్ర,చెల్లి సురేష్, విత్తనాల బుజ్జి, వనసర్ల నాగేశ్వరరావు,నంద్యాల వెంకటేశ్వరరావు, కాంద్రేగుల సత్యప్రసాద్, మట్ట రమేష్, చీకురుమిల్లి చక్రధర్, బండారు ఏసు, నల్ల రామకృష్ణ, వంగా దుర్గ బాబు, సుంకర బుజ్జి, కంచు స్తంభం కృష్ణ, వాసంశెట్టి రాజేశ్వరరావు,నేలపాటి చంచలరావు, కోటిపల్లి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# మహనీయుడు ఎన్ టీ ఆర్ కు ఘననివాళి.

వైపాలెం నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎలక్షన్ బాబు







**యర్రగొండపాలెం, జనవరి 18 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి సందర్భంగా యర్రగొండపాలెం తే దే పా ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు ఆ మహనీయుని విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్ టీ ఆర్ తెలుగు రాష్ట్రాల ప్రజల హృదయాలలో స్థిరమైన స్థానం పొందారని, సినీ రంగంలో అత్యున్నత శిఖరాలు అధిరోహించారని, రాజకీయ నాయకుడిగా ప్రజాధారణ పొందిన మహా వ్యక్తి అని కొనియాడారు.అనంతరం యర్రగొండపాలెం పట్టణం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో పేదలకు మరియు చికిత్స పొందుతున్నవారికి పండ్లు, బ్రెడ్ లు పంపిణీ చేసి అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు, పట్టణ అధ్యక్షులు పేరుమల్ల మల్లికార్జునరావు. తోట మహేష్ నాయుడు, చీదేళ్ళ నాగేశ్వరావు, వేగనాటి శ్రీను, డాక్టర్ షేక్ ఇస్మాయిల్ , మెడ బలిమి అచ్యుతరావు, చేదురి కిషోర్ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ పథకానికి భక్తుల విరాళం



**శ్రీశైలం జనవరి 18 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ పథకానికి ఎస్.పద్మ,పిడుగురాళ్ళ, పల్నాడు జిల్లా వారు ఈ రోజు అన్నప్రసాదవితరణపథకానికి విరాళం రూ. 1,00,116/-లను అందజేశారు.ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు కె.అయ్యన్నకు అందజేయడం జరిగింది.దాతకు తగు రశీదు,ప్రసాదాలు,శేషవస్త్రం అందజేయబడ్డాయి.

# ఎడ్ల పెంపకం, బలప్రదర్శన పోటీలంటే ముఖ్యమంత్రికి ఎంతో మక్కువ : ప్రత్తిపాటి

తాను వ్యవసాయ మంత్రిగా ఉన్నప్పుడు నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలు, సహకారంతోనే ఎడ్ల పోటీలపై ఉన్న న్యాయపరమైన సమస్యల్ని అధిగమించి, తిరిగి అవి కొనసాగేలా చేయడం జరిగింది....

అంతరించిపోతున్న ఒంగోలు జాతి ఎడ్ల పోషణ భారమైనప్పటికీ ఒక లక్ష్యంతో కొనసాగిస్తున్నారు : ఎంపీ లావు

ఎడ్ల పోషణ మన సంస్కృతి, సంప్రదాయంలో భాగం : మంత్రి గొట్టిపాటి

జాతీయస్థాయి ఎడ్ల బలప్రదర్శన తొలిరోజు పోటీలను ప్రారంభించిన ప్రత్తిపాటి, గొట్టిపాటి, లావు









**చిలకలూరిపేట జనవరి 18 ( అఖండ భూమి న్యూస్):** తెలుగువారి ఆరాధ్య దైవం, టీడీపీ వ్యవస్థాపకులు, స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతిని పురస్కరించుకొని, నేటి నుంచి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత, మంత్రి నారాలోకేశ్ జన్మదినమైన జనవరి 23 వరకు జాతీయస్థాయి ఎడ్ల బలప్రదర్శన పోటీలు భారీ ఎత్తున నిర్వహించనున్నట్లు మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.ఆదివారం ఎన్టీఆర్ వర్ధంతిని సందర్భంగా పట్టణంలోని నరసరావుపేట రోడ్డులోని గోల్కొండ గార్డెన్స్ లో, ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయస్థాయి ఎడ్ల బలప్రదర్శన పోటీలను ఎమ్మెల్యే ప్రత్తిపాటి, ఎంపీ లావు, మంత్రి గొట్టిపాటి సంయుక్తంగా ప్రారంభించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి జ్యోతిప్రజ్వలన చేసి నివాళులు అర్పించిన నేతలు.. అనంతరం కొబ్బరికాయలు కొట్టి ఎడ్ల బండలాగుడు పోటీలను ప్రారంభించారు. పోటీల ప్రారంభానికి ముందు ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రి ముగ్గూరు కలిసి ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేసిన ట్రాక్టర్ పై సభాప్రాంగణమంతా కలియ తిరిగి, ప్రజలకు అభివాదం చేశారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చిన రైతులు, ఎడ్ల అభిమానులు, ప్రజలను ఉద్దేశించి వారు మాట్లాడారు.

### ఎడ్ల పోటీలను తాను మంత్రిగా ఉన్నప్పుడు పున: ప్రారంభించడం ఎంతో గర్వకారణం

యావత్ భారతావని గర్వించే మహానాయకుడు, కథానాయకుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు అని, కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా ప్రజాభిమానం పొందిన మచ్చలేని ఏకైక నాయకుడు ఆయనొక్కరేనని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. అటువంటి ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నేటి నుంచి లోకేశ్ జన్మదినం (23వ తేదీ) వరకు ఆరురోజులు కన్నుల పండువగా ఎడ్ల బలప్రదర్శన పోటీలు నిర్వహణ చేపట్టామని ప్రత్తిపాటి చెప్పారు. పశువుల పెంపకం, ముఖ్యంగా ఎడ్ల పోషణ, వాటి బలప్రదర్శన పోటీలంటే ముఖ్యమంత్రి చంద్రబాబుకి ఎంతో మక్కువన్నారు. గతంలో ఎడ్ల పందేలపై నిషేధం కోరుతూ కొందరు కోర్టులను ఆశ్రయించి, వాటిని నిలిపివేయించారన్నారు. రైతులు అమితంగా ఇష్టపడే పోటీల నిలుపుదలను సవాల్ చేస్తూ, తాను వ్యవసాయమంత్రిగా ఉన్నప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలు, సహకారంతో ఎడ్ల పందేలను తిరిగి కొనసాగించేలా చేసినట్లు, నాటి అంశాలు తలుచుకుంటే నేటికీ గర్వకారణంగా ఉంటుందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. పందేలపై న్యాయస్థానాలు విధించిన న్యాయపరమైన అడ్డంకుల్ని అధిగమించి మరలా రైతుల సంతోషం కోసం అవి నిర్వహించేలా చేసినట్టు ప్రత్తిపాటి తెలిపారు. చిలకలూరిపేటలో ఏర్పాటు చేసిన జాతీయస్థాయి ఎడ్ల బలప్రదర్శన పోటీల ప్రారంభానికి ప్రత్యేక అతిథులుగా విచ్చేసిన ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, మంత్రి గొట్టిపాటి రవికుమార్ లకు, పోటీలు తిలకించడానికి విచ్చేసిన రైతులు, ప్రజలు, కూటమి శ్రేణులకు ప్రత్తిపాటి ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలియచేశారు. ఎడ్ల బలప్రదర్శన పోటీల నిర్వహణలో చిలకలూరిపేటకు రాష్ట్రస్థాయిలోనే మంచి పేరు ప్రఖ్యాతులు ఉన్నాయని ప్రత్తిపాటి చెప్పారు.

### ఎడ్ల బలప్రదర్శన పోటీలకు మరింత ప్రాచుర్యం, ప్రాధాన్యత దక్కేలా చూస్తాం : ఎంపీ లావు

ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్తిపాటి ఆధ్వర్యంలో జాతీయస్థాయి ఎడ్ల బలప్రదర్శన పోటీలు నిర్వహించడం సంతోషించాల్సిన విషయమని ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు అభిప్రాయపడ్డారు. ఎడ్ల పోషణలో వ్యయప్రయాసలు అధికంగా ఉన్నప్పటికీ ఒక లక్ష్యంతో ఒంగోలు జాతి ఎడ్లు అంతరించిపోకుండా కాపాడుతున్న ప్రతి ఒక్కరికీ ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు. పల్లెలు మెచ్చే, రైతులకు నచ్చే ఎడ్ల బలప్రదర్శన పోటీలకు మరింత ప్రాచుర్యం, ప్రాధాన్యం దక్కేలా తమవంతు కృషి చేస్తామని ఎంపీ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. చిలకలూరిపేటలో ఎడ్ల బలప్రదర్శన పోటీలతో పాటు, ప్రాంగణంలో రైతులకు ఉపయోగపడేలా వివిధ శాఖల స్టాల్స్ ఏర్పాటు చేసినట్టు ఎంపీ తెలిపారు. భారీస్థాయిలో చేపట్టిన పోటీల నిర్వహణలో తలెత్తే చిన్న లోపాలను పట్టించుకోకుండా అందరూ పెద్దమనసుతో వ్యవహరించాలన్నారు.

### ఎడ్ల పోటీలు మన సంస్కృతి, సంప్రదాయంలో భాగం : గొట్టిపాటి

ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక ప్రజోపయోగ కార్యక్రమాలు చేపడుతున్న సీనియర్ నాయకులు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, నేడు రైతాంగం కోసం ఎడ్ల బలప్రదర్శన పోటీలు నిర్వహించడం తమకెంతో సంతోషాన్నిచ్చిందని పల్నాడు జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఎడ్ల పెంపకం అనేది చాలా ఖర్చుతో కూడుకున్నదని, ఎన్ని ఇబ్బందులున్నా తెలుగుజాతి సంస్కృతి సంప్రదాయాల్లో భాగమైన పశుపోషణ, ఎడ్ల పోటీలను కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లోనే ఎక్కువగా నిర్వహిస్తుంటారని గొట్టిపాటి చెప్పారు. అన్నగారు (ఎన్టీఆర్) మన నుంచి దూరమై 30 ఏళ్లు గడిచిందంటే నమ్మలేకపోతున్నామన్న గొట్టిపాటి, తెలుగువారికోసం తన జీవితాన్ని పణంగా పెట్టి తెలుగుదేశం స్థాపనతో ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. కార్యక్రమంలో నిర్వాహకులు జి.డి.సి.సి బ్యాంక్ మాజీ చైర్మన్ మానం వెంకటేశ్వర్లు, యలం సాంబశివరావు, తెల్లప్రోలు వీరయ్య చౌదరి, పేర్ని వీర నారాయణ, టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తేళ్ల సుబ్బారావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, మురకొండ మల్లిబాబు, కక్కెర నాగేశ్వరరావు, తుబాటి శ్రీహరి, నాగండ్ల రాంబాబు, మద్దినేని సుబ్బారావు, ముద్దన నాగేశ్వరరావు, పోపూరి వెంకయ్య, ఇనగంటి జగదీష్, అంబటి సోంబాబు, గుర్రం నాగపూర్ణ చంద్రరావు, షేక్ అజారుద్దీన్ ,నిర్వాహకులు, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



**( పుల్లల చెరువు జనవరి 18 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రంలోని ఎన్టీఆర్ 30 వ వర్ధంతి సందర్భంగా నందమూరి తారక రామారావు సెంటర్ లో ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివారులు అర్పించారు.. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోట్ల గోవిందు మాట్లాడుతూ సినీ, రాజకీయ రంగాల్లో ఎన్టీఆర్ తనదైన ముద్ర వేశారన్నారు. సూర్యచంద్రులు ఉన్నంత వరకు ఆయన బ్రతికే ఉంటారన్నారు. సినిమాల్లో ఎవరూ చేయని విభిన్న పాత్రల్లో నటించారని.. ప్రతి పాత్రలోనూ పరకాయ ప్రవేశం చేశారని తెలిపారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అనే మాటను విశ్వసించి టీడీపీని స్థాపించారన్నారు. తద్వారా కొందరికే పరిమితమైన రాజకీయాలను అన్ని వర్గాల వారికి చేరువ చేశారన్నారు. బడుగు, బలహీనవర్గాల వారికి చేయూతనిచ్చారని కొనియాడారు. ఆకలి తెలిసిన నాయకుడని కొనియాడారు. ప్రతి తెలుగువాడు గర్వించేలా తెలుగువారి కీర్తిని ప్రపంచానికి చాటారన్నారు. నాడు ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ తీసుకొచ్చిన పథకాలే నేడు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్నాయని చెప్పారు. ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్లిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.. మాజీ మండల అధ్యక్షులు లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కారణజన్ములని, యుగ పురుషులని, పేదల పెన్నిధి, 'అన్న' నందమూరి తారక రామారావు అని కొనియాడారు. సినీ వినీలాకాశంలో ధృవతారగా వెలిగి, రాజకీయ కురుక్షేత్రంలో అజేయుడైన 'అన్న' ఎన్టీఆర్ తరతరాల చరిత్రను తిరగరాసిన ధీరోదాత్తుడన్నారు. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ఆకాశమంత ఎత్తులో నిలబెట్టేందుకు పోరాటం చేసిన ఆయన మనందరికీ ప్రాతఃస్మరణీయుడన్నారు. కిలో రెండు రూపాయల బియ్యం, సామాజిక భద్రతా పింఛన్లు, పక్కా ఇళ్ల నిర్మాణం, రైతుకు విద్యుత్, మండల వ్యవస్థతో స్థానిక స్వపరిపాలన, ఆడబిడ్డలకు ఆస్తిలో హక్కు, రాయలసీమకు సాగు, తాగునీటి ప్రాజెక్టులు లాంటి అనితరసాధ్యమైన సంక్షేమ అభివృద్ధి పథకాలతో చరిత్ర గతిని మార్చిన ఆ మహనీయుడు మనకు ఆదర్శమని తెలిపారు. ఆయన వేసిన బాట అనుసరణీయమని స్పష్టం చేశారు.. నాయకులు కార్యకర్తలు నందమూరి తారక రామారావు సెంటర్ లో పులిహోర పంచి పెట్టడం జరిగింది... ఈ కార్యక్రమంలో పుల్లలచెరువు మండల టిడిపి అధ్యక్షులు పోట్ల గోవిందు,మండల సీనియర్ నాయకులు శనగ నారాయణ రెడ్డి , కాకర్ల కోటయ్య , రెంటపల్లి సుబ్బారెడ్డి,, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పయ్యాల ప్రసాద రావు ,మేడికొండ లక్ష్మీ నారాయణ , మండల టిడిపి నాయకులు గజ్వల్లి భాస్కర రావు , పుల్లలచెరువు సొసైటీ అధ్యక్షులు పాత కోటి రామిరెడ్డి , మండల ఉపాధ్యక్షుడు కాయకోకు ల ఇదేమ్మ యాదవ్,మండల ప్రధాన కార్యదర్శి శనగ వెంకటేశ్వర రెడ్డి , పుల్లలచెరువు పట్టణ అధ్యక్షుడు మేడికొండ అనిల్ కుమార్ ఎంపీటీసీ మేడికొండ రాధాకృష్ణ పుల్లలచెరువు నీటి సంఘం అధ్యక్షులు కొలుకులూరి కుమారస్వామి ఎస్సీ సెల్ అధ్యక్షుడు కేసనపల్లి బక్కయ్య, మైనార్టీ సెల్ భాష, తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి బ్రహ్మోత్సవాల ముగింపు









అశ్వ వాహనం పై,శ్రీ స్వామి అమ్మవార్లు

**శ్రీశైలం జనవరి 18 (అఖండ భూమి న్యూస్):** మకర సంక్రమణ పుణ్యకాలాన్ని పురస్కరించుకుని ఈ నెల 12వ తేదీ నుండి నిర్వహిస్తున్న సంక్రాంతి బ్రహ్మోత్సవాలు ఈ రోజుతో 18.01.2026 ముగియనున్నాయి. ఈ ఉత్సవాల ముగింపులో భాగంగా ఈ రోజు ఉదయం శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిపించబడ్డాయి. అశ్వవాహనసేవ ఈ బ్రహ్మోత్సవాలలో నిర్వహించబడే వాహనసేవలో భాగంగా ఈ రోజు సాయంకాలం శ్రీ స్వామి అమ్మవార్లకు అశ్వవాహనసేవ జరిపించబడుతుంది. ఈ సేవలో శ్రీస్వామిఅమ్మవారి ఉత్సవమూర్తులను అశ్వవాహనంపై వేంచేబుచేయించి ప్రత్యేక పూజాదికాలు చేయబడుతాయి. తరువాత ఆలయప్రాంగణంలో ప్రాకారోత్సవం నిర్వహించబడుతుంది.

### పుష్పోత్సవం - శయనోత్సవం

ఈ బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈరోజు సాయంకాలం ఆలయప్రాంగణంలోని అక్కమహాదేవి అలంకారమండపం వద్ద శ్రీ స్వామిఅమ్మవార్లకు పుష్పోత్సవం జరిపించబడుతుంది. ఈ పుష్పోత్సవంలో శ్రీస్వామిఅమ్మవార్లకు కాగడాలు, ఎర్రగులాబీలు, తెల్లగులాబీలు, పసుపు గులాబీలు, ఎర్రమందారం, తెల్లమందారం, ముద్దమందారం, నందివర్ధనం, గరుడవర్ధనం, కనకాంబరాలు, సుగంధాలు లిల్లీపూలు, పసుపుచేమంతి, ఊదాచేమంతి, తెల్లచేమంతి, ఎర్రగన్నేరు, తెల్లగన్నేరు, దేవగన్నేరు, ముద్దగన్నేరు, మొదలైన 20 రకాలకు పైగా పుష్పాలు, బిల్వం, మరువం మొదలైన పలు రకాల పత్రాలతో స్వామిఅమ్మవార్లను విశేషంగా అర్చించడం జరుగుతుంది. అదేవిధంగా అరటి, తెల్లద్రాక్ష, నల్లద్రాక్ష, దానిమ్మ, బత్తాయి, కమల, జామ, ఖర్జూరం, యాపిల్, ఫైనాపిల్, మొదలైన 11,రకాల ఫలాలు కూడా నివేదించబడుతాయి. తరువాత శ్రీ స్వామిఅమ్మవార్లకు ఏకాంతసేవ నిర్వహించి శయనోత్సవం జరిపించబడుతుంది. కాగా ఈ శయనోత్సవానికిగాను ఆలయప్రాంగణములోని స్వామివార్లశయన మందిరానికి విశేష పుష్పాలంకరణ చేయబడుతుంది.

# కొలనుభారతిలో ఏర్పాట్ల పరిశీలన





**శ్రీశైలం జనవరి 18 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల దేవస్థాన దత్తత దేవాలయమైన కొలనుభారతి క్షేత్రంలోని సరస్వతి ఆలయంలో ఈ నెల 23వ తేదీన వసంత పంచమి మహోత్సవం అత్యంత వైభవంగా జరుగనున్నది. ఈ నెల 10వ తేదీన నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య ఆధ్వర్యములో కొలనుభారతిలో సమన్వయ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, ఆర్.డి.ఓ. నాగజ్యోతి, జిల్లా దేవదాయశాఖ అధికారి మోహన్, తహశీల్దార్ ఉమారాణి, గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్, విద్యుత్ శాఖ ఏడి రామసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. సదరు సమావేశంలో తీసుకున్న అన్ని నిర్ణయాల మేరకు కొలనుభారతిలో ఏర్పాట్లు చేయబడుతున్నాయి. ఇందులో భాగంగా పలువరు దేవస్థానం అధికారులు. పలువురు వైదిక సిబ్బంది ఆలయాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ పరిశీలనలో అమ్మవారి ఆలయ ప్రధానార్చకులు వై. విజయకుమారస్వామి, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు ఎం. నరసింహారెడ్డి, సహాయ కార్యనిర్వహణాధికారి మరియు వసంత పంచమి మహోత్సవ ప్రత్యేక అధికారి యం. ఫణిధర ప్రసాద్, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు ( ఐ /సి) సుబ్బారెడ్డి, అమ్మవారి అర్చకులు పవన్‌కుమార్‌శర్మ, సహాయ ఇంజనీర్లు, సహాయ స్థపతి, ఉద్యానవన అధికారి లోకేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వసంతపంచమి రోజున సరస్వతీ అమ్మవారికి జరిపించాల్సిన ఆయా పూజాదికాలు, నివేదనలు, సామూహిక అక్షరభ్యాసాలు గురించి మొదలైనవాటి వైదిక సిబ్బంది చర్చించారు. తరువాత భక్తులకు దర్శనం క్యూలైన్ల ఏర్పాటు, సామూహిక అక్షరభ్యాసార నిర్వహణ ఏర్పాట్లు, ఉత్సవం రోజున పుష్పాలంకరణ, మంచినీటి సదుపాయం, అన్నప్రసాద వితరణ, వాహనాల పార్కింగు ఏర్పాట్లు, సూచికబోర్డుల ఏర్పాటు, శౌచాలయాల



ఏర్పాటు మొదలైన ఏర్పాట్ల గురించి అధికారులు పరిశీలించారు. కాగా కొలనుభారతీదేవి ఆలయం రాష్ట్రంలోని ఏకైక సరస్వతీదేవి ఆలయంగా ప్రసిద్ధమైంది.

# మరపురాని మహా వ్యక్తి స్వర్గీయ డాక్టర్ శ్రీ నందమూరి తారక రామారావు



**(రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జ్: సిహెచ్ రాంబాబు. జనవరి 18 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ ఎన్ టి రామారావు 30 వ వర్ధంతి వేడుకలను మండలంలోని అన్ని గ్రామాలలో టిడిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన చెరుకుపల్లిలో పట్టణ అధ్యక్షుడు సొంటి వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి నేతలు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రూపాయికి కిలో బియ్యం, గృహ నిర్మాణాలను మొట్టమొదటిగా ప్రవేశపెట్టిన మహనీయుడు అని మాట్లాడుతూ ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అనే నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి అభివృద్ధి సంక్షేమం కలయికతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రను మార్చేసిన గొప్ప మరపురాని మహా వ్యక్తి ఎన్టీఆర్ అని డిసి చైర్మన్ ఎం ఆర్ కె మూర్తి అన్నారు. నేత కార్మికులకు ఎన్నో ఉపాధి పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ఎన్టీఆర్ దని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు దివి రాంబాబు అన్నారు. ఎన్టీఆర్ సంక్షేమ ఆశయాలను నేటికీ అమలుపరుస్తున్న దేశంలోని ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని బాపట్ల పార్లమెంటరీ కార్యాలయ సెక్రటరీ ఆరేపల్లి నాగ పార్వతి అన్నారు. అదేవిధంగా గూడవల్లి ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో బాపట్ల పార్లమెంటరీ ఆర్గనైజరీ సెక్రటరీ మల్లాది రామకృష్ణ మాట్లాడుతూ ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలను నేటి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలి అన్నారు. మండలంలోని కనగాల ,రాజవోలు , నడింపల్లి, కావూరు గ్రామాల్లో ఎన్టీఆర్ విగ్రహాలకు ఆయా గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కందుల వెంకటేశ్వరరావు, వాకాశివరామకృష్ణ, విశ్వంశెట్టి శ్రీనివాసరావు, బలగాని సుబ్బారావు, చక్రవర్తి, పీతమోహన్ ,నాగుల రామకృష్ణ ,లచ్చి రామారావు , ఆసిఫ్ అలీ, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బెదిరింపులకు పాల్పడుతున్న ఎస్సై పై చర్యలు తీసుకోవాలి

-శేఖర్ తో తనకు ప్రాణం హాని ఉంది రక్షణ కల్పించండి..

-ఎస్సై కు ఫిర్యాదు చేసిన- పట్టించుకోవడం లేదు..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 18 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, శేఖర్ తో తనకు ప్రాణా హాని ఉందని నందిపేట ఎస్సై కు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు, పైగా ఇచ్చిన ఫిర్యాదు వాపసు తీసుకోవాలని ఎస్సై బెదిరిస్తున్నాడని మాజీ వార్డ్ మెంబర్ బోగ రాములు అన్నారు. ఆదివారం ఆయన ఆర్మూర్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ భవన్ లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. వెల్మల్ గ్రామంలో రెండు గ్రామ అభివృద్ధి కమిటీలు ఉండడం వల్ల గ్రామస్తులకు ఇబ్బందిగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒక వర్గానికి చెందిన వీడీసీ సభ్యులు 40 లక్షలు ఉంటేనే సర్పంచి ఎన్నికల్లో పోటీ చేయాలని నిబంధన పెట్టి తీర్మానం చేశారన్నారు. నేను సర్పంచ్ గా పోటీ చేయడానికి సిద్ధపడితే గ్రామస్తులు ఎవరు మద్దతు ఇవ్వవద్దని నిబంధనం విధించారన్నారు. ఈ విషయమై ఎలక్షన్ కమిషన్, హ్యూమన్ రైట్స్, జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్, నందిపేట్ ఎంపీడీవో, ఎస్సైకి ఫిర్యాదు చేశానన్నారు. మొన్న గ్రామపంచాయతీలో బెల్ట్ షాప్, చికెన్ సెంటర్లకు వేలంపాట వేశారని, ఆధారాలతో సహా ఫిర్యాదు చేస్తే కొందరు గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులపై కేసు నమోదు అయిందన్నారు. దీంతో శేఖర్ అనే వ్యక్తి నాపై కక్ష కట్టి చంపేస్తానని బెదిరిస్తున్నాడని, నందిపేట ఎస్సై కు ఫిర్యాదు చేస్తే పట్టించుకోవడంలేదని, పైగా ఇచ్చిన ఫిర్యాదును వాపసు తీసుకోవాలని ఎస్ఐ బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. శనివారం రాత్రి నార్మల్ కాల్ చేయకుండా వాట్సాప్ కాల్ చేసి అమ్మనా బూతులు తిట్టాడని ఆవేదన వ్యక్తం చేశాడు. బెదిరింపులకు పాల్పడుతున్న నందిపేట్ ఎస్సై పై పోలీసు ఉన్నతాధికారులు శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఆయన పోలీసు అధికారులను కోరారు.




**రెండు గ్రామాభివృద్ధి కమిటీలను ఏకం చేయడానికి పోరాటం చేస్తున్న**

వెల్మల్ గ్రామంలో రెండు గ్రామాభివృద్ధి కమిటీలు ఉండడం వల్ల గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని, ఏకం చేయడానికి పోరాటం చేస్తున్నానని, ఇది నేను చేయడం తప్పా అన్నారు, తీవ్రవాదినా, లేక మర్డర్ చేశానా, ప్రెస్ క్లబ్ భవనం వద్దకు పోలీసులు రావడమేంటని ప్రశ్నించారు.

# ఆవు దూడలపై పులి దాడి...

ఒక దూడను చంపి ఎత్తుకెళ్లిన పులి...

నిర్ధారించిన పోలీసులు, స్థానికులు...



**తుర్కపల్లి జనవరి 18. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని ఇబ్రహీంపురం గ్రామ శివారు, రాజపేట మండలంలోని బేగంపేట శివారు సమీపంలో మాటూరి కృష్ణ వ్యవసాయ భాగ్య సమీపంలో ఆవు దూడలపై పులి దాడి చేసి ఒక దూడను చంపి, మరో దూడను ఎత్తుకెళ్లిందని పోలీసులు, స్థానికులు తెలిపారు. (తాడుతో కట్టేసిన) దూడను మెడ వద్ద కుర్తి గాయపరచడంతో దూడ మరణించినట్లు చెప్పారు. ఈ విషయం ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి వారు చేరుకొని విచారణ చేశారు. అప్పటివరకు పోలీసులు, స్థానికులు తెలిపిన సమాచారం ఆధారంగా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఇటీవల రాజపేట మండలంలోని బేగంపేట గ్రామ శివారులో పులి అడుగులను గుర్తించిన స్థానికులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించడంతో వారు సంఘటన స్థలానికి చేరుకొని నిర్ధారించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ మేరకు సమీప గ్రామాలలో దండోరా వేయించారు...

# సైబర్ నేరాల పట్ల ప్రజలు జాగ్రత్త వహించాలి

సిఐ సూచన...




**ఆత్మకూర్ ఎం జనవరి 18. (అఖండభూమి న్యూస్):** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి, ఆర్థిక నేరాలను అరికట్టాలని ఆత్మకూర్ సిఐ ప్రజలకు సూచించారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండలంలోని రాఘవపురం గ్రామంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల విషయాలపై ప్రజలకు వివరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి నేరాల నివారణ కోసం సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, గ్రామ ప్రముఖులు, యువకులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

# ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్బంగా రోగులకు పండ్లు పంపిణ



**బెల్లంపల్లి జనవరి 17(అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా బెల్లంపల్లి తెలుగు దేశం పార్టీ నాయకులు ఆదివారం బెల్లంపల్లిలో ఎన్ టీ ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి కార్యక్రమం చేపట్టారు.అలాగే బెల్లంపల్లి ప్రభుత్వ అస్పత్రి లో రోగులకు పండ్లు,బ్రెడ్ పంపినిచేచారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రామటెంకి హరి బాబు,బెల్లంపల్లి పట్టణ అధ్యక్షలు,టీ.మణిరమ్ సింగ్, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు జీవరత్నం,బొల్లు మల్లయ్య,సీ హెచ్. రమేష్,దుర్గయ్య,గోమాస వెంకటేష్ గోమాస రాజన్నా తదితరులు పాల్గొనడం జరిగింది...



## గణతంత్ర దినోత్సవ వేడుకలలో షారాజీపేట యువత

**ఆలేరు జనవరి 18. (అఖండభూమి న్యూస్):** (జనవరి 26) గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా దేశ రాజధాని న్యూఢిల్లీ పరేడ్ గ్రౌండ్ లో జరిగే డప్పు కళాకారుల నృత్యానికి యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని శారాజిపేట గ్రామానికి చెందిన డప్పు కళాకారులు ఢిల్లీకి బయలుదేరి, కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే వేడుకలలో మన మండలానికి చెందిన యువత పాల్గొనడం అభినందనీయమని పలువురు అన్నారు. నువ్వంటే 9 ఈ కార్యక్రమంలో అంది మ్యూజిక్ అకాడమీకి చెందిన వస్తాది బిస్మిల్లా ఖాన్ అవార్డు గ్రహీత అంగడి భాస్కర్ (అందే), కంతి దిలీప్, విక్రమ్, కే సందీప్, కే ప్రశాంత్, కందుల నాగరాజు, గ్యాదపాక అజయ్, పంగ విజయ్, గ్యాదపాక ఫణిందర్, దినేష్, చంద్రశేఖర్, నరసింహా, రవితేజ, ఆనంద్, తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన డప్పు కళాకారులు, తదితరులు, పాల్గొన్నారు....



# ఘనంగా ఎన్టీఆర్ 30 వ వర్ధంతి.

హాజరైన ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు.



**తుగ్గలి జనవరి 18 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని రాతన గ్రామంలో టిడిపి మండల అధ్యక్షులు తిరుపతి నాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నటరత్న ,నటసౌరభౌమ పద్మశ్రీ, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్, స్వర్గీయ నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి కార్యక్రమాన్ని రాతన గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలు మాలలు వేసి ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కే ఈ శ్యాంబాబు మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాలు, గిరిజన వర్గాల అభ్యున్నతి కోసం వారి బాగోగుల కోసం వారి ఉన్నతి కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం 1982 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీని స్థాపించి తొమ్మిది నెలల కాలంలోనే అధికారంలోకి వచ్చి రాష్ట్ర దశా దిశను మార్చిన గొప్ప నాయకుడు ఎన్టీ రామారావు అని అన్నారు. ఆయన ప్రజల కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ ,అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తూ అన్ని రంగాల్లో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉండేలా చేశారని అటువంటి మహా నాయకుడు భౌతికంగా లేకపోయినా అతను చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మనోహర్ చౌదరి, గ్రంథాలయ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, కృష్ణమూర్తి, చంద్రశేఖర్ యాదవ్, టిడిపి నాయకులు మరియు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ వర్తంతి సందర్బంగా మెగా రక్తదాన శిబిరం






**డోన్ ప్రతినిధి, గణేష్. జనవరి 18 (అఖండ భూమి న్యూస్):** కీ.శే. నందమూరి తారక రామారావు గారి 30వ వర్ధంతి సందర్భంగా, డోన్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్టీఆర్ గారి ఆశయాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడమే ఎన్టీఆర్ కు నిజమైన నివాళి అని తెలిపారు. అందులో భాగంగానే వర్ధంతి సందర్భంగా లెజెండరీ బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించడం గర్వకారణమని పేర్కొన్నారు. రక్తదానం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని, యువత పెద్ద సంఖ్యలో ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.అనంతరం రక్తదాన శిబిరంలో పాల్గొన్న రక్తదాతలను అభినందిస్తూ, తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలిచి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అనంతరం అరుహలైన వారికీ సీఎం రిలీఫ్ ఫండ్ 31,38,414 రూపాయల చెక్కులను అందజేశారు....

# శ్రీశైల దేవస్థానంలోసాంస్కృతిక కార్యక్రమాలు




**శ్రీశైలం జనవరి 18 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగానిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా. ఎస్ టరాజ అకాడమీ, కడప వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడుతున్నది. ఈ కార్యక్రమములో మూషికవాహన, శంకర శివ, శివతాండవం, శివపంచాక్షరి నటరాజస్తోత్రం తదితర గీతాలకు చిన్న, విజయ,నరసింహులు, వెంకటేశ్వర్లు, హిమబిందు త్రివేణి తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు.రెండవ కార్యక్రమములో భాగంగా శ్రీ మారుతీ వెంకటేశ్వర భజన మండలి, కర్నూలు వారిచే భజన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. కాగా ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# జనసేన ఆధ్వర్యంలో ఘనంగా ఎడ్లబండి పోటీలు




**నాతవరం జనవరి 18 (అఖండ భూమి న్యూస్):**నాతవరం మండలం దారగంగవరంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎడ్లబండి పోటీలు ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నిర్వహించిన ఈ పోటీలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. నర్సీపట్నం నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర, తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ, ఎస్ఐ వై.తారకేశ్వరరావు, జనసేన ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు ఊడి చక్రవర్తి, జిల్లా కార్యదర్శి సురేష్, పంచాడ హరినాథ్ ముఖ్య అతిథిలుగా హాజరై పోటీలను ప్రారంభించారు. జనసేన నాయకుడు ప్రగడ కృష్ణబాబు నేతృత్వంలో నిర్వహించిన ఈ పోటీలకు చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు, యువకులు పాల్గొన్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రారంభమైన పోటీలు ఉత్కంఠభరితంగా కొనసాగాయి. ఎడ్లబండ్ల వేగం, రైతుల నైపుణ్యం ప్రేక్షకులను ఉత్సాహపరిచాయి. పోటీల్లో విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి పంచాడ వెంకటరావు (రేవళ్ల) రూ.12 వేలు, రెండవ బహుమతి మరిడిమాంబ రూ.10 వేలు, మూడవ బహుమతి పి రవి(ఎం కోటపాడు) రూ.8 వేలు, నాల్గో బహుమతి శ్రీ ఆంజనేయం (రేవళ్ల)రూ.6 వేలు, ఐదవ బహుమతి రాయపు రెడ్డి శ్రీను (చోడవరం)రూ.4 వేలు అందజేశారు. విజేతలను అతిథులు అభినందించారు. ఈ సందర్భంగా రాజాన వీర సూర్యచంద్ర మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో జనసేన పార్టీ ఇలాంటి కార్యక్రమాలు చేపడుతోందన్నారు. భవిష్యత్తులోనూ ఇలాంటి సంప్రదాయ కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గొల్లవిల్లిలో 37 ఏళ్ల నాటి స్నేహబంధం!



**కాట్రేనికోన జనవరి 18 (అఖండ భూమి న్యూస్):** గొల్లవిల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో 1988-89 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయంగా కలుసుకున్నారు. సుమారు 37 ఏళ్ల తర్వాత ఒకేచోట చేరిన మిత్రులు చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. చాలా ఏళ్ల తర్వాత స్నేహితులను కలవడం గొప్ప అనుభూతిని ఇచ్చిందని, ఈ అనుబంధాన్ని ఇలాగే కొనసాగిస్తామని వారు పేర్కొన్నారు.

## మొశీడోని రాయి తాండ గ్రామాలలో క్రీడాకారులకు బహుమతులు అందజేసిన బాబు నాయక్ సూర్య నాయక్ శంకర్

గ్రామీణ క్రీడాకారుల్లో ఉత్తమ ప్రతిభ ఉంటుంది



**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం జనవరి 18 (అఖండ భూమి న్యూస్):** గ్రామీణ క్రీడాకారుల్లో ఉత్తమ ప్రతిభ ఉంటుందని కాంగ్రెస్ నేత బాబు నాయక్ అన్నారు. ఫరూఖ్ నగర్ మండలం మొశీడో ని రాయి తండ గ్రామాలలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో భాగంగా క్రీడాకారులకు బహుమతులు అందజేసిన అనంతరం మాట్లాడారు. క్రీడలు సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇవ్వడంతో పాటు నాయకత్వ లక్షణాలను నేర్పిస్తాయని, క్రీడల పోటీలతో ప్రజల మధ్య ఐక్యత, స్నేహ బంధాలు బలోపేతం అవుతాయని చెప్పారు. పర్వదినం వేల గ్రామీణ ప్రాంతాలలో ఆటల పోటీలు నిర్వహించడం సంతోషకరమని చెప్పారు. గ్రామీణ ప్రాంత యువత ముఖ్యంగా చదువుతోపాటు క్రీడారంగంలో రాణించాలని సూచించారు. అన్ని వర్గాల ప్రజలు తమకిష్టమైన క్రీడల్లో పాల్గొనాలని చెప్పారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణకు కొశీత్త మంది ఆర్థిక సహాయం అందజేయడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మొశీడో ని రాయి తండ గ్రామ ప్రజలు పాల్గొన్నారు బాబు సూర్య శంకర్ కుమార్ రవి నాయక్ శంకర్ శ్రీను అశోక్ మోహన్ రాజు నర్య నాయక్ తదితరులు ఉన్నారు

## నేత్రపర్వంగా గంగ భవాని ఆలయ వార్షికోత్సవాలు





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 18 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామంలో ఉన్న శ్రీ చంద్రమౌళీశ్వర గంగా భవాని ఆలయ 68వ వార్షికోత్సవం ఆదివారం గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి అభిషేకం అలంకరణ మధ్యాహ్నం సాయంత్రం చంద్రమౌళీశ్వర గంగాభవాని కళ్యాణోత్సవం జరిపారు ఈ సందర్భంగా ఉదయం నుండి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులను గ్రామ పురవీధుల గుండా భక్తుల కోలాటం జరిగింది ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చి కళ్యాణ మహోత్సవాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి బోనాల సమర్పణ, తెప్పోత్సవం తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘ అధ్యక్షుడు చంద్రి సత్యనారాయణ, సంఘ సభ్యులు, గ్రామస్తులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దోమకొండ జాతరలో ఆరోగ్య శిబిరం




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 18 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండలోని కటికెం మల్లేశుని జాతరలో ఆదివారం వై ఆర్ జీ కేర్ లింక్ వర్కర్ స్కీం, కామారెడ్డి జి జి హెచ్ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వై ఆర్ జీ కే ర్ లింక్ వర్కర్ స్కీమ్ డీ ఆర్ పీ సుధాకర్, కామారెడ్డి ఐ సి టి సి కౌన్సిలర్ నాగరాజు సుఖ వ్యాధులు, హెచ్ఐవి, టీబీ వ్యాధులపై అవగాహన కల్పించారు. శిబిరంలో భాగంగా 238 మందికి రక్త పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో లింకు వర్కర్ స్కీమ్ సూపర్వైజర్ జ్యోతి, లింకు వర్కర్లు బాలకిషన్, లావణ్య, హరిప్రియ, లక్ష్మి, ఆలయ కమిటీ చైర్మన్ కొండ ఆంజనేయులు, ధర్మకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పగిడ్యాల మండలం లక్ష్మాపురం గ్రామంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

రూరల్ సి. ఐ.సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో...



**నందికొట్కూరు జనవరి 18 (అఖండ భూమి న్యూస్):** పగిడ్యాల మండలం లక్ష్మాపురం గ్రామంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు నందికొట్కూరు రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో మిడుతూరు ఎస్సై,మరియు ముచ్చుమర్రి ఎస్సై నరేంద్ర సిబ్బందితో కలిసి లక్ష్మాపురం గ్రామంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ చేయడం జరిగింది. తర్వాత గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రూరల్ సి. ఐ. టి.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గ్రామంలో చిన్నచిన్న సమస్యలకు గొడవ పడి కేసులు నమోదు చేసుకోవద్దని మరియు ప్రతి ఒక్కరూ మోటార్ సైకిల్ నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని మరియు మద్యం తాగి వాహనాన్ని నడపకూడదని మరియు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించడం జరిగింది. ఎవరైనా శాంతి భద్రతలకు విఘతం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చేపలు,చికెన్,మాంసం దుకాణాలపై విస్తృత తనిఖీలు

- 12 కేసులు నమోదు

- తూనికలు,కొలతలు శాఖ అధికారి కె.మనోహర్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జనవరి 18 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో వినియోగదారుల హక్కుల పరిరక్షణలో భాగంగా ఆదివారం తూనికలు,కొలతలు శాఖ ఆధ్వర్యంలో కొత్తగూడెం పట్టణంలోని సంత ప్రాంతం,కొత్త గూడెం పట్టణం,అన్నపురెడ్డిపల్లి మండలంలోని చేపలు, చికెన్,మాంసం విక్రయ దుకాణాలపై విస్తృతస్థాయి తనిఖీలు నిర్వహించినట్లు జిల్లా కొలతలు శాఖ అధికారి కె.మనోహర్ తెలిపారు.ఈ తనిఖీల సందర్భంగా తూనికలు కొలతలు చట్టం మరియు సంబంధిత నిబంధనలను ఉల్లంఘిస్తూ ధ్రువీకరణ లేని తూకపు యంత్రాలు వినియోగించడం సరైన ప్రభుత్వ ముద్రలు లేకుండా తూకాలు నిర్వహించడం కొలతల్లో తేడాలు చూపించడం వంటి అక్రమాలు గుర్తించబడినట్లు తెలిపారు.ఈ ఉల్లంఘన పై మొత్తం 12 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. తూనికలు,కొలతల చట్టాన్ని ఉల్లంఘించిన వ్యాపారులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.వినియోగదారులను మోసగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించమని



హెచ్చరించారు.అన్ని వ్యాపారాలలో వ్యాపారస్తులు తప్పనిసరిగా ప్రభుత్వ ధ్రువీకరణ పొందిన తూకపు యంత్రాలని



వినియోగించాలని నిర్ణీత కాలవ్యవధిలో పునః ధ్రువీకరణ చేయించుకోవాలని సూచించారు.వినియోగదారులు కూడా తూకాల్లో అక్రమాలు గమనించినట్లయితే జిల్లా తూనికలు కొలతలు శాఖ కార్యాలయానికి ఫిర్యాదు చేయాలని కోరారు.భవిష్యత్తులో కూడా జిల్లాలోని సంతలు పట్టణాలు మరియు గ్రామీణ ప్రాంతాల్లో ఆకస్మికంగా తనిఖీలు కొనసాగుతాయని శాఖ అధికారి మనోహర్ తెలిపారు.

# కేంద్ర ఉద్యోగులకు భారీ ఆఫర్: ?2 కోట్ల వరకు ఉచిత ఇన్సూరెన్స్, చౌకగా రుణాలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 18 (అఖండ భూమి న్యూస్):** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం ఆర్థిక మంత్రిత్వ శాఖ (డి ఎఫ్ ఎస్) ఒక ప్రత్యేక జీరో-బ్యాలెన్స్ శాలరీ అకౌంట్ ప్యాకేజీని లాంచ్ చేసింది. గ్రూప్ ఏ, బి, సి కేడర్ల ఉద్యోగులందరికీ ఈ సదుపాయం అందుబాటులో ఉంటుంది.

ఇది కేవలం జీతం వచ్చే ఖాతా మాత్రమే కాదు, బ్యాంకింగ్ మరియు ఇన్సూరెన్స్ సేవల సమాహారం.

ఈ అకౌంట్ ద్వారా లభించే ప్రధాన ప్రయోజనాలు:

1. ఇన్సూరెన్స్ సౌకర్యం (భారీ కవరేజీ):

వ్యక్తిగత ప్రమాద భీమా: ప్రమాదవశాత్తు మరణిస్తే ?1.50 కోట్ల వరకు ఇన్సూరెన్స్. ఎయిర్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్: విమాన

ప్రయాణంలో ప్రమాదం జరిగితే ?2 కోట్ల వరకు కవరేజీ.

వైకల్య కవరేజీ: శాశ్వత లేదా పాక్షిక వైకల్యం సంభవిస్తే ?1.50 కోట్ల వరకు రక్షణ.

లైఫ్ ఇన్సూరెన్స్: ?20 లక్షల వరకు టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్ (తక్కువ ప్రీమియంతో టాప్-అప్ సదుపాయం).

ఆరోగ్య భీమా: ఉద్యోగి మరియు కుటుంబ సభ్యులకు సమగ్ర ఆరోగ్య భీమా ప్లాన్.

2. బ్యాంకింగ్ మరియు లోన్ ప్రయోజనాలు:

జీరో బ్యాలెన్స్: కనీస నిల్వ ఉంచాల్సిన అవసరం లేదు. మెయింటెనెన్స్ ఛార్జీలు సున్నా.

ఉచిత లావాదేవీలు: ఆర్ టి జి ఎస్, ఎన్ ఈ ఎఫ్ టి, యూపీఐ మరియు చెక్ బుక్ లావాదేవీలన్నీ పూర్తిగా ఉచితం.

తక్కువ వడ్డీ రుణాలు: హోమ్ లోన్,

ఎడ్యుకేషన్ లోన్, వెహికల్ మరియు పర్సనల్ లోన్లు చాలా తక్కువ వడ్డీ రేటుకే లభిస్తాయి. లోన్ ప్రాసెసింగ్ ఛార్జీలలో రాయితీ ఉంటుంది.

అదనపు సౌకర్యాలు: ఎయిర్పోర్ట్ లాంజ్

యాక్సెస్, క్యాష్బ్యాక్ ఆఫర్లు, అపరిమిత ఏటీఎం లావాదేవీలు మరియు లాకర్ అద్దెలో తగ్గింపు.

ప్రభుత్వ లక్ష్యం: 2047 నాటికి 'వికసిత భారత్' మరియు 'అందరికీ భీమా' లక్ష్యాలను చేరుకోవడంలో భాగంగా ఈ ప్యాకేజీని రూపొందించారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఆర్థిక స్థిరత్వం, మానసిక ప్రశాంతతను అందించడమే దీని ప్రధాన ఉద్దేశ్యం. ప్రస్తుతం ఉన్న శాలరీ అకౌంట్లను ఉద్యోగి సమ్మతితో ఈ కొత్త ప్యాకేజీకి మార్చుకోవచ్చని ఆర్థిక శాఖ తెలిపింది.

# ఖమ్మం బహిరంగ సభకు తరలి వెళ్లిన ఏఐటియుసి శ్రేణులు

**భువనగిరి జనవరి 18. (అఖండభూమి న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) గత దశాబ్ద కాలంగా దేశంలోని కార్మిక, రైతు, ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహిస్తూ పోరాటం బాటలో ముందుకు సాగుతున్న సిపిఐ పార్టీకి ప్రజలు అండగా నిలవాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎం డి ఇమ్రాన్ కోరారు. ఆదివారం నాడు ఖమ్మంలో జరుగుతున్న సిపిఐ 100 వసంతాల బహిరంగ సభకు భువనగిరి పట్టణం నుండి వందలాది మంది ఏఐటీయూసీ కార్మికులు వివిధ వాహనాలలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది కల్లూరి రవీందర్ రెడ్డి జెండా ఊపి వాహనాల ర్యాలీని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న ఏర్పడిన సిపిఐ స్వాతంత్ర పోరాటంలో బ్రిటిష్ సామ్రాజ్యవాధానికి వ్యతిరేకంగా నిర్వహించిన పోరాటంలో కీలకపాత్ర పోషించిందని గుర్తు చేశారు. వలస పాలన కాలంలో కార్మిక హక్కులు, రైతుల భూ సమస్యలు, సామాజిక న్యాయం కోసం సిపిఐ అనేక ఉద్యమాలు నిర్వహించి విజయం సాధించిందని చెప్పారు. కమ్యూనిస్టు నేతలు దేశ స్వాతంత్రం కోసం జైలు జీవితం, నిషేధాలు, హింసను ఎదుర్కొని నిరంతరం ప్రజల పక్షాన నిలబడ్డారని తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వంటి చారిత్రాత్మక ఉద్యమాలకు సిపిఐ పోరాటాల పత్రికగా నిలిచాయని అన్నారు. స్వాతంత్రం అనంతరం సిపిఐ పార్టీ




ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య పరిరక్షణ, లౌకికత సమాఖ్య వ్యవస్థ బలోపేతం కోసం నిరంతరం పోరాటాలు కొనసాగించిందని వివరించారు. కార్మిక చట్టాల రక్షణ, కనీస వేతనాలు, ఉపాధి హామీ, ప్రజా రంగ సంస్థల పరిరక్షణ కోసం సిపిఐ నిరంతరం ఉద్యమాలు నిర్వహించిందని చెప్పారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న బిజెపి సంకీర్ణ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ, కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా సిపిఐ దేశవ్యాప్తంగా పోరాటాలకు పిలుపునిస్తూ, ప్రజల గొంతుకగా నిలిచిందని తెలిపారు. దశాబ్ద కాలపు పోరాటాల అనుభవంతో సిపిఐ ముందుకు సాగుతూ ప్రజల హక్కుల సాధనకై మరింత బలమైన ఉద్యమాలకు సిద్ధం అవుతుందని స్పష్టం చేశారు. ఆటో, హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు, మధ్యాహ్న భోజన వంట కార్మికులకు నెలకు పదివేల గౌరవ వేతనం, ప్రతి కార్మికుడికి కనీస వేతనం 26వేల రూపాయలు, అన్ని రంగాల కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని ఈ సందర్భంగా ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు సామల శోభన్ బాబు, ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సోమన సబిత, సిపిఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, సహాయ కార్యదర్శి చింతల మల్లేష్, నాయకులు పిన్నం జగన్, వల్దాస్ నరసింహ, ముంతాజ్ బేగం, బాగుల వసంత, సంధ్య, కొత్త కృష్ణ, నిరుడు శేఖర్, జిన్న రాజమణి, నిర్మల, ప్రభాకర్, వెంకటేష్, పోచయ్య, అందె కృష్ణ, మాదుగుల స్వామి, బొజ్జ గణేష్, గౌరవంతుల శ్రీనివాస్, పల్లెర్ల మైసయ్య, జహంగీర్, ఎర్ర నరసింహ, తదితరులు పాల్గొన్నారు....

# తెలుగుజాతికి వన్నె తెచ్చిన మహనీయుడు ఎన్టీఆర్





**క్రిష్ణగిరి జనవరి 18 (అఖండ భూమి న్యూస్):** తెలుగు జాతికి వన్నె తెచ్చిన మహనీయుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ అన్నారు. స్వర్గీయ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 30వ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంలోని కృష్ణగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మండల టిడిపి అధ్యక్షులు దామోదర్ నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ ప్రారంభించారు. ప్రథమంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి రక్తదానం చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులను కార్యకర్తలను ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్యాం కుమార్ మాట్లాడుతూ చలనచిత్ర రంగంలో నటుడిగా తనదైన నటనతో అగ్రస్థానంలో కొనసాగుతూ రాష్ట్రంలో తెలుగు ప్రజలు పడుతున్న కష్టాలను చూసి రాజకీయ పార్టీని స్థాపించి అనతి కాలంలోనే రాష్ట్రంతోపాటు యావత్ భారత దేశాన్ని పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ మట్టి కరిపించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిన ఏకైక ప్రజానాయకుడు ఎన్టీఆర్ కె సాధ్యమైందన్నారు. ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీని ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకు వెళుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పత్తికొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆలంకొండ నబి సాహెబ్, సీనియర్ నాయకులు మర్రి శ్రీరాములు, జిడిపి చైర్మన్ సోమలింగశీ గౌడ్, ఎరుకల చెరువు నరసింహుడు, రామాంజనేయులు,చక్రపాణి,జ్యోతి గౌడ్, శివ రాముడు, వెంకటేశ్వర రెడ్డి, సజ్జాద్ భాష, దావూద్, నాగార్జున, ప్రకాష్ గౌడ్, మర్రి మురళీమోహన్, మర్రి రవికుమార్, సురేష్ గౌడ్, రఘు, శివ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి ఉద్యోగుల సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన : డిసిసి ప్రెసిడెంట్ పున్న కైలాస్ నేత...!




**(అఖండ భూమి)జనవరి 18 నల్లగొండ జిల్లా:** తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో, నల్గొండ జిల్లా కార్యాలయం (ఎల్.పి.టి) నందు నల్గొండ మరియు సూర్యాపేట జిల్లాలకు చెందిన పద్మశాలి ఉద్యోగుల సమావేశం ఘనంగా నిర్వహించబడింది..ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పున్న కైలాష్ నేత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి, పద్మశాలి ఉద్యోగుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు..ఈ సందర్భంగా పద్మశాలి ఉద్యోగుల సంక్షేమానికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం పద్మశాలి ఉద్యోగుల సంఘం నాయకులు పున్న కైలాష్ నేత ను ఘనంగా సన్మానించారు...

# బన్నీ.. ఆ మూవీ ఉన్నట్టా? లేనట్టా?



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, టాలెంటెడ్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్ లో ఓ మూవీ రూపొందనున్నట్లు కొన్ని నెలల క్రితం అనౌన్స్మెంట్ వచ్చిన విషయం తెలిసిందే. పుష్ప-2 తర్వాత బన్నీ, వంగా కాంబోలో మూవీ వస్తుందంటూ ప్రముఖ నిర్మాణ సంస్థ టీ సిరీస్ ప్రకటించింది. దీంతో అటు సినీ ప్రియులు.. ఇటు ఇద్దరి అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. సందీప్ రా& ఇంటెన్స్ మేకింగ్ కు బన్నీ యాక్టింగ్ పెర్ఫెక్ట్ సెట్ అవుతుందని అంతా సంబరపడిపోయారు. కానీ ఆ సినిమాపై అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎలాంటి అప్డేట్ రాకపోవడం గమనార్హం. చెప్పాలంటే.. చాలా మంది ఆ మూవీ అనౌన్స్మెంట్ వచ్చిందన్న విషయమే మర్చిపోయారు. అయితే బన్నీ.. కోలీవుడ్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ తో వర్క్ చేయనున్నట్లు రీసెంట్ గా ప్రకటన వచ్చిన సంగతి తెలిసిందే. నటిపై పరువునష్టం దావా.. ఏకంగా రూ.100 కోట్ల షాక్! ప్రస్తుతం తమిళ డైరెక్టర్ అట్లీతో పని చేస్తున్న అల్లు అర్జున్.. ఆ తర్వాత లోకేష్ తో మూవీ చేయనున్నారు. దీంతో ఆ సినిమా అనౌన్స్మెంట్ రావడంతో.. వంగాతో బన్నీ అనుకున్న మూవీ ఏమైందోనని అంతా డిస్కస్ చేసుకోవడం స్టార్ట్ చేశారు. అసలు ఆ సినిమా ఉందో లేదా కూడా ఎలాంటి క్లారిటీ లేదని అంటున్నారు. ఒకవేళ ఉంటే.. అదేదో మరోసారి క్లారిటీ ఇస్తే బెటర్ అని అంతా అభిప్రాయపడుతున్నారు. అయితే ఇప్పుడు అల్లు అర్జున్.. అట్లీ దర్శకత్వం వహిస్తున్న మూవీ షూటింగ్ లో పాల్గొంటున్నారు. ఈ ఏడాది అక్టోబరు వరకు ఆ మూవీ చిత్రీకరణ జరగనున్నట్లు తెలుస్తోంది. అది కంప్లీట్ అయ్యాక.. లోకేష్ కనగరాజ్ తీయనున్న సినిమా సెట్స్ లోకి అల్లు అర్జున్ ఎంట్రీ ఇవ్వనున్నారట. ఆ సినిమా షూటింగ్ వచ్చే ఏడాదికి పూర్తి అవ్వనుందని అర్థమవుతోంది. ఉద్దేశం కాదు.. మాట్లాడిన తీరే తప్పు.. శివాజీ వ్యాఖ్యలపై హర్షవర్ధన్! ఆ రెండు కాకుండా.. అల్లు అర్జున్ లైనప్ లో త్రివిక్రమ్ తో ఓ మూవీ కూడా ఉంది. అది పక్కన పెట్టారని వార్తలు వస్తున్నా.. ఇంకా ఎలాంటి క్లారిటీ లేదు. కొందరు ఆ సినిమా డ్రాప్ అయిందని చెబుతుంటే, మరికొందరు మాత్రం చర్చల దశలోనే ఉందని అంటున్నారు. ఒక వేళ ఆ మూవీ కూడా ఉంటే.. అల్లు అర్జున్ మరో రెండు మూడేళ్ల వరకు చాలా బిజీగా ఉండనున్నారని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు. అదే సమయంలో యానిమల్ అయిన వెంటనే స్పిరిట్ మూవీ కోసం వర్క్ చేయడం మొదలుపెట్టారు సందీప్ రెడ్డి వంగా. ఇప్పుడు షూటింగ్ ను జరుపుతున్న ఆయన.. ఆ తర్వాత యానిమల్ పార్క్ పై ఫోకస్ చేయనున్నారని తెలుస్తోంది. అనంతరం మహేష్ బాబు లేదా రామ్ చరణ్ తో సినిమా చేయొచ్చని టాక్ వినిపిస్తోంది. దీంతో సందీప్ కూడా కొన్నాళ్లపాటు బిజీనే. మరి బన్నీ, వంగా మూవీ ఫ్యూచర్ లో ఉంటుందో లేదో వేచి చూడాలి.

**దీంతో ఆ సినిమా అనౌన్స్మెంట్ రావడంతో.. వంగాతో బన్నీ అనుకున్న మూవీ ఏమైందోనని అంతా డిస్కస్ చేసుకోవడం స్టార్ట్ చేశారు.**

## నటిపై పరువునష్టం దావా..
# ఏకంగా రూ.100 కోట్ల షాక్!

టీమిండియా టీ20 కెప్టెన్, స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ పై నటి ఖుషీ ముఖర్జీ గతంలో చేసిన కామెంట్స్ హాట్ టాపిక్ గా మారిన విషయం తెలిసిందే. ఓ మీడియా ఈవెంట్ లో మాట్లాడిన ఖుషీ, సూర్యకుమార్ యాదవ్ గతంలో తనకు తరచూ మెసేజ్ లు చేసేవాడని చెప్పడంతో క్రికెట్ అభిమానులు అంతా ఒక్కసారిగా షాక్ కు గురయ్యారు. ఇప్పుడు ఆ వ్యాఖ్యలపై రెస్పాండ్ అయిన ముంబైకి చెందిన సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ ఫైజాన్ అన్సారీ.. నటి ఖుషీ ముఖర్జీపై పరువు నష్టం దావా వేశారు. జనవరి 13న ఘాజీపూర్ పోలీసులకు ఫిర్యాదు చేసిన ఫైజాన్, రూ.100 కోట్లకు పరువు నష్టం కేసు నమోదు చేయాలని కోరారు. అంతే కాదు.. కేసు నమోదు కోసం ఆయన ముంబై నుంచి స్వయంగా ఉత్తరప్రదేశ్‌లోని ఘాజీపూర్ కు వెళ్లడం గమనార్హం. చూశ్రీంశీ =ఘుం - బన్నీ.. ఆ మూవీ ఉన్నట్టా? లేనట్టా? ఫైజాన్ అన్సారీ మాట్లాడుతూ, ఇంటర్నేషనల్ లెవెల్ లో దేశానికి కీర్తి తెస్తున్న ఓ క్రికెటర్ ఇమేజ్ ను దెబ్బతీసేలా మాట్లాడటం బాధాకరమని అన్నారు. పబ్లిసిటీ కోసం, సోషల్ మీడియా ఫాలోయింగ్ పెంచుకోవడం కోసం సెలబ్రిటీల వ్యక్తిగత జీవితాలపై ఆరోపణలు చేయడం ఫ్యాషన్ గా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖుషీపై కఠినమైన సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అయితే ఇప్పటికే తన కామెంట్స్ పై ఖుషీ ముఖర్జీ రెస్పాండ్ అయ్యారు. తన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారని అన్నారు. "సూర్యకుమార్ యాదవ్ తో నా మధ్య ఏమీ లేదు. మేం కేవలం స్నేహితులం మాత్రమే. ఒక సందర్భంలో అతడు మ్యాచ్ ఓడిపోయినప్పుడు బాధపడ్డాడు. అప్పుడు ఫ్రెండ్లీగా మెసేజ్ లు చేసుకున్నాం. అంతకు మించి ఏ సంబంధం లేదు" అని ఖుషీ వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. చూశ్రీంశీ =ఘుం - ఉద్దేశం కాదు.. మాట్లాడిన తీరే తప్పు.. శివాజీ వ్యాఖ్యలపై హర్షవర్ధన్! తనను ఎవరితోనైనా లింక్ చేసి మాట్లాడటం తనకు అస్సలు నచ్చదని ఆమె పేర్కొన్నారు. "నేను ఏ క్రికెటర్ తోనూ డేటింగ్ చేయాలనుకోవడం లేదు. సూర్య నాకు మంచి స్నేహితుడు మాత్రమే" అంటూ చెప్పుకొచ్చారు. కానీ నెటిజన్లలో చాలామంది ఈ వివరణను కూడా పబ్లిసిటీ స్టంట్ గా భావించారు. మొత్తానికి ఒక్క కామెంట్ తో మొదలైన వ్యవహారం ఇప్పుడు చట్టపరమైన వివాదంగా మారింది. దీంతో ఇప్పుడు పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది. చూశ్రీంశీ =ఘుం - సీక్వెల్ సినిమాలో పాటలకే అంత టైమా? ఇక ఖుషీ ముఖర్జీ విషయానికొస్తే,. కోల్ కతాలో జన్మించిన ఆమె ఎంటీవీ ప్రసారం చేసిన స్ప్లిట్స్ విల్లా రియాలిటీ షో ద్వారా గుర్తింపు తెచ్చుకుంది. లవ్ స్కూల్ 3లో కంటెస్టెంట్ గా పాల్గొన్నారు. బాలీవుడ్ తో పాటు తెలుగు సినిమాల్లో కూడా ఖుషీ నటించారు. హార్ట్ ఎటాక్, దొంగ ప్రేమ, గుర్రం పాపిరెడ్డి, శృంగారం, మారియో వంటి చిత్రాల్లో నటించారు. ప్రస్తుతం వివిధ సినిమాలతో బిజీగా ఉన్న ఆమెకు సూర్య కామెంట్స్ వ్యవహారంలో ఊహించని షాక్ తగిలిందనే చెప్పాలి.



## ఉద్దేశం కాదు.. మాట్లాడిన తీరే తప్పు.. శివాజీ వ్యాఖ్యలపై హర్షవర్ధన్!



సెలెక్టివ్ గా పాత్రలు ఎంచుకుంటూ.. తన పాత్రలకు జీవం పోస్తూ మరింత పాపులారిటీ సొంతం చేసుకున్నారు శివాజీ. ఒకప్పుడు హీరోగా ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈయన.. సెకండ్ ఇన్నింగ్స్ లో విలన్ పాత్రలతో అదరగొట్టేస్తున్నారు. ముఖ్యంగా రియాలిటీ షో బిగ్ బాస్ తెలుగులో కంటెస్టెంట్ గా పాల్గొని తన మంచి మనసుతో అందరి హృదయాలను దోచుకున్నారు.. అలాంటి ఈయన ప్రస్తుతం వరుస సినిమాలలో విలన్ పాత్రలు పోషిస్తూ ఆకట్టుకుంటూ అభిమానులకు మరింత చేరువవుతున్నారు. ఇదిలా ఉండగా తాజాగా గత ఏడాది ఒక సినిమా ప్రమోషన్స్ లో భాగంగా మహిళల వస్త్రధారణ పై శివాజీ చేసిన కామెంట్లు పెద్ద దుమారమే సృష్టించాయి. నటిపై పరువునష్టం దావా.. ఏకంగా రూ.100 కోట్ల షాక్! ముఖ్యంగా ఈ వివాదంలోకి అనసూయ , చిన్మయి, నాగబాబు లాంటి సెలబ్రిటీలు కూడా వచ్చి చేరారు. మహిళ కమిషన్ కూడా రంగంలోకి దిగి ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఎట్టకేలకు శివాజీ స్పందించి క్షమాపణలు చెప్పక తప్పలేదు. అయితే ఇప్పుడు తాజాగా శివాజీ చేసిన వ్యాఖ్యలపై ప్రముఖ నటుడు హర్షవర్ధన్ కీలక కామెంట్లు చేశారు. శివాజీ చేసిన మాటలలో ఉద్దేశం సరైనదే కానీ ఆయన మాట్లాడిన తీరు సరిగా లేకపోవడం వల్ల ఈ విమర్శలు వచ్చాయి అంటూ తన అభిప్రాయంగా చెప్పుకొచ్చారు. బన్నీ.. ఆ మూవీ ఉన్నట్టా? లేనట్టా? తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న హర్షవర్ధన్.. స్వేచ్ఛలో దుస్తులు భాగం కావాలి కానీ దుస్తులు మాత్రమే స్వేచ్ఛ కాదని చెప్పుకొచ్చారు. పైగా మహిళల వస్త్రధారణ పై శివాజీ చేసిన కామెంట్లకు ఉదాహరించి కూడా ఆయన క్లారిటీగా చెప్పారు. దొంగల మనసు మార్చడం కంటే నా ఇంటికి తాళం వేసుకోవడం ఉత్తమం. ఎందుకంటే అది నా చేతిలో ఉన్న పని. కాబట్టి నా ఇంట్లో వాళ్లకు జాగ్రత్తగా ఉండండి అని చెప్పడం నాకు సులభం. అంతేకానీ దొంగల్లారా మీరు ఒకసారి ఆలోచించండి.నేను లేని సమయంలో ఒంటరిగా ఉన్న నా వాళ్ళ పై మీరు దాడి చేయకండి అని దొంగలకు మనం ఎలా చెప్పగలం.. గత కొన్ని రోజులుగా సాగుతున్న ఈ అంశంపై కూడా ఆలోచిస్తే ఒక విషయం నాకు అర్థం అవుతుంది సీక్వెల్ సినిమాలో పాటలకే అంత టైమా? ముఖ్యంగా రెండు టాపిక్లను ఎప్పుడూ కూడా కలిపి చూడకూడదు. స్వేచ్ఛ గురించి మాట్లాడితే దాని మీదే ఫోకస్ చేయాలి.. దుస్తుల గురించి మాట్లాడితే వాటిపైనే మాట్లాడాలి. మంచి ఉద్దేశంతో ఏదైనా చెప్పాలనుకున్నప్పుడు మాట్లాడే తీరు సరిగా లేకపోతే వాళ్లు శివాజీ , అనసూయలు అవుతారు. అందుకే ఉద్దేశం సరైనదే అయినా..ఆయన మాట్లాడిన తీరు మాత్రమే తప్పు అంటూ తన అభిప్రాయంగా చెప్పుకొచ్చారు హర్షవర్ధన్. మొత్తానికైతే మోడ్రన్ దుస్తులు ధరించడం మాత్రమే స్వేచ్ఛ కాదు.. వాటి గురించి మాట్లాడే సమయంలో స్వేచ్ఛ అనే పదాన్ని ఉపయోగించకూడదు అని.. ముఖ్యంగా మనం ఉంటున్న ప్రదేశాన్ని బట్టి మన డ్రెస్సింగ్ కూడా ఉంటుంది. దుస్తులు ప్రాంతాన్ని బట్టి మారుతూ ఉంటాయి కాబట్టి ఈ విషయంపై మాట్లాడాల్సిన అవసరం అంతకంటే లేదు అని తన అభిప్రాయంగా చెప్పుకొచ్చారు.


# సూపర్ స్టార్ డాటర్ అయినా రిజెక్ట్ చేశారట!

**స్కూల్ డేస్‌లో జరిగే నాటకాల్లో పాల్గొనాలంటే సౌకర్యవంతంగా ఉండేది కాదు. నటన గురించి పెద్దగా ఆసక్తి ఉండేది కాదు.**



ఎంత స్టార్ వారసులైనా టాలెంట్, అదృష్టం లేకపోతే రాణించడం కష్టం. ఇదే విషయం చాలా మంది నటవారసుల విషయంలో నిజమైంది. అయితే స్టార్ వారసులకు తిరస్కారం ఎదురైతే వారి బాధని వర్ణించలేం. ఇదే పరిస్థితిని బాలీవుడ్ సూపర్ స్టార్ షారుక్ ఖాన్ వారసురాలు సుహానా ఖాన్ ఎదుర్కొందట. ఆ టైమ్‌లో ఆ మాటలకు కన్నీళ్లు పెట్టుకుని భావోద్వేగానికి గురైందట. ఈ విషయాన్ని తాజాగా బయటపెట్టింది. తొలి నాళ్లలో తండ్రి బాటలో నటిగా మారాలని, ఎంతో పేరు తెచ్చుకోవాలని ఆశపడిందట. చూశ్రీంశీ =ఘుం - నటిపై పరువునష్టం దావా.. ఏకంగా రూ.100 కోట్ల షాక్! అయితే తాను స్కూల్ డేస్‌లో ఎదుర్కొన్న అవమానం కారణంగా తనకు నటనపై ఆసక్తి పోయిందని, నటనకు దూరంగా ఉండాలని అప్పట్లో నిర్ణయించుకున్నానని చెబుతోంది సుహానా ఖాన్. ఓ బాలీవుడ్ మీడియాతో ప్రత్యేకంగా ముచ్చటించిన సుహానా స్కూల్ డేస్‌లో తాను ఎదుర్కొన్న అవమానకరమైన సందర్భాన్ని వెల్లడించింది. నటన అంటే ఆసక్తి నుంచి అయిష్టతకు, ఆ తరువాత అత్యంత ప్రేమ భావన వరకు తన చుట్టూ జరిగిన ఆసక్తికరమైన ఓ సంఘటనని పంచుకుంది. చూశ్రీంశీ =ఘుం - బన్నీ.. ఆ మూవీ ఉన్నట్టా? లేనట్టా? స్కూల్ డేస్‌లో జరిగే నాటకాల్లో పాల్గొనాలంటే సౌకర్యవంతంగా ఉండేది కాదు. నటన గురించి పెద్దగా ఆసక్తి ఉండేది కాదు. అయితే బోర్డింగ్ స్కూల్‌కు మారాక నాకు నటన అంటే ఇష్టం పెరగడం మొదలైంది. అక్కడ వేసే స్టేజ్ షోలలో ప్రధాన పాత్ర పోషించాలనే కోరికతో ఒక నాటకం కోసం ఆడిషన్‌కు వెళ్లాను. ఎంతో ఆశగా వెళ్లిన నాకు తీవ్ర నిరాశ ఎదురైంది. నన్ను తిరస్కరించారు. ప్రధాన పాత్ర కోసం వెళ్లిన నన్ను కేవలం కోరస్ కోసం మాత్రమే ఎంపిక చేయడంతో చాలా బాధపడ్డాను. ఆ బాధను భరించలేక గదిలో ఒంటరిగా ఏడ్చాను- అని తెలిపింది. ఉద్దేశం కాదు.. మాట్లాడిన తీరే తప్పు.. శివాజీ వ్యాఖ్యలపై హర్షవర్ధన్! అయితే ఆ తిరస్కరణ నుంచే నాలో నటన పట్ల మరింత ఇష్టం పెరిగిందని తెలిపింది. అంతే కాకుండా తన కెరీర్ విషయంలో తన తల్లిదండ్రులు బలమైన భూమిక పోషిస్తారని, వారి సూచనలు, సలహాలు పాటిస్తానని తెలిపింది. అంతే కాకుండా సహజమైన నటనకు మాత్రమే తాను ప్రాధాన్యత నిస్తానని ఈ సందర్భంగా స్పష్టం చేసింది. జోయా అక్తర్ రూపొందించిన -ది ఆర్చీస్-తో నటిగా కెరీర్ ప్రారంభించిన సుహానా ప్రస్తుతం తండ్రి షారుక్ ఖాన్ నటిస్తున్న -కింగ్- మూవీలోని ఓ కీలక పాత్రలో కనిపించబోతోంది. సీక్వెల్ సినిమాలో పాటలకే అంత టైమా? సిద్ధార్థ్ ఆనంద్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీకి గౌరీ ఖాన్ ప్రొడ్యూసర్. దీపిక పదుకోన్ హీరోయిన్‌గా నటిస్తుండగా, అభిషేక్ బచ్చన్, అనిల్ కపూర్, రాణీముఖర్జీ, అర్షద్ వర్సీ, జాకీష్రాఫ్, రాఘవ్ జుయల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ సినిమా ఇదే ఏడాది ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. దీంతో సుహానా ఖాన్ కెరీర్ కూడా కీలక మలుపు తిరిగే అవకాశం ఉందని బాలీవుడ్ వర్గాలు అంటున్నాయి.

# వెంకీ మామ సూపర్ హిట్..కింగ్ అట్టర్ ఫ్లాప్!





సంక్రాంతి సమరం అంటే టాలీవుడ్ సీనియర్ స్టార్ల దగ్గరి నుంచి క్రేజీ యంగ్ హీరోల వరకు పోటీపడేందుకు రెడీ అయిపోతుంటారు. ఆ సెంటిమెంట్‌తో ఈ సంక్రాంతికి పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, మెగాస్టార్ చిరంజీవి, రవితేజ, శర్వానంద్, నవీన్ పొలిశెట్టి పోటీకి దిగారు. మొత్తం నలుగురు పోటీపడితే ఇందులో ముగ్గురు మాత్రమే విజయం సాధించడం తెలిసిందే. ఇందులో మెగాస్టార్ చిరంజీవి నటించిన -మన శంకరవరప్రసాద్ గారు- గురించి ఇప్పుడు అంతా ప్రత్యేకంగా మాట్లాడుకుంటున్నారు. నటిపై పరువునష్టం దావా.. ఏకంగా రూ.100 కోట్ల షాక్! చిరు చాలా రోజుల తరువాత తన మార్కు టైమింగ్‌తో నటించడం.. సినిమాలోని ప్రతి సన్నివేశం కామెడీ పంచ్‌లతో నిండిపోవడం.. చిరు తనదైన టైమింగ్‌తో ఆకట్టుకోవడంతో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ప్రత్యేకత ఏర్పడింది. అంతే కాకుండా ఇందులో వెంకీ మామ కీలక గెస్ట్ రోల్‌లో కనిపించడం, చిరు, వెంకీల మధ్య వచ్చే సన్నివేశాలు కూడా చాలా ఫన్నీగా ఉండటంతో ఇద్దరి ఫ్యాన్స్ ఈ మూవీని తెగ ఎంజాయ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా వెంకీ మామ గెస్ట్ రోల్ చేసిన మూవీస్‌పై ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. బన్నీ.. ఆ మూవీ ఉన్నట్టా? లేనట్టా? వెంకీ గెస్ట్ రోల్, సపోర్టింగ్ రోల్స్‌లో నటించిన సినిమాలు చాలా వరకు సూపర్ హిట్ అయ్యాయి. కానీ కింగ్ నాగార్జున గెస్ట్, అండ్ సపోర్టింగ్ రోల్స్ చేసిన సినిమాలు అట్టర్ ఫ్లాప్ అయ్యాయని అంటున్నారు. వెంకీ గెస్ట్ రోల్‌లో నటించిన ప్రేమమ్, ఓరి దేవుడా, ఇప్పుడు -మన శంకరవరప్రసాద్‌గారు- సూపర్ హిట్‌లుగా నిలిచాయని, కింగ్ చేసిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆ స్థాయి సక్సెస్‌లని సొంతం చేసుకోలేకపోయాయని కామెంట్‌లు చేస్తున్నారు. నాగార్జున నందిగా నటించిన -బ్రహ్మాస్త్ర- ఫ్లాప్ అయిందని చెబుతున్నారు. చూశ్రీంశీ =ఘుం - ఉద్దేశం కాదు.. మాట్లాడిన తీరే తప్పు.. శివాజీ వ్యాఖ్యలపై హర్షవర్ధన్! ఇక ధనుష్ హీరోగా శేఖర్ కమ్ముల రూపొందించిన -కుబేర-లో నాగ్ దీపక్ తేజ్ అనే సీబీఐ ఆఫీసర్‌గా నటించిన విషయం తెలిసిందే. సినిమాకు భారీ అప్లాజ్ వచ్చినా మేకర్స్‌కి మాత్రం ఎలాంటి లాభాల్ని అందించలేకపోయింది. ఇక సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా నటించిన -కూలీ- మూవీలో సిమోన్ గ్జావియర్‌గా కరుడు గట్టిన విలన్‌గా నటించినా ఫలితం లేకుండా పోయిందని, ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ ఫ్లాప్‌గా నిలిచి షాక్ ఇచ్చిందని వాపోతున్నారు. చూశ్రీంశీ =ఘుం - సీక్వెల్ సినిమాలో పాటలకే అంత టైమా? అదే సమయంలో వెంకీ మామ చేసిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్లుగా నిలిచి భారీ వసూళ్లని రాబడుతున్నాయని, రీసెంట్‌గా వెంకటేష్ ఎక్స్‌టెండెడ్ కామియో చేసిన -మన శంకరవరప్రసాద్ గారు- సూపర్ హిట్‌గా నిలిచి రికార్డు స్థాయి వసూళ్లని రాబడుతోందని ప్రశంసలు కురిపిస్తున్నారు. కింగ్ ప్రయోగాల పేరుతో ఫ్లాప్ సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వకుండా ట్రెండ్ సెట్టర్ స్టోరీలకు ఓకే చెబితే మంచి సక్సెస్‌లు వరిస్తాయని, ఇకపై స్టార్ కాస్ట్, రెమ్యూనరేషన్‌లకు ఇంపార్టెన్స్ ఇవ్వకుండా మంచి కథలకు, పాత్రలకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రేక్షకులు కోరుకుంటున్నారు.

# సీక్వెల్ సినిమాలో పాటలకే అంత టైమా?

**సినిమాల్లో పాటలు లేకపోతే రన్ టైమ్ కూడా చాలా కలిసొస్తుందని, అనవసరంగా సాంగ్స్ ఎందుకని చాలా మంది ఆడియన్స్ ఫీలవుతూ ఉంటారు.**




ఈ మధ్య సినిమాల్లో తప్పదు అంటే తప్ప పాటల్ని భాగం చేయడం లేదు. సినిమా ఫ్లో కు పాటలు పంటి కింద రాయిలా మారుతున్నాయని భావించి వీలైనన్ని తక్కువ సాంగ్స్ తోనే సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. అందులో భాగంగానే షూటింగ్ కూడా చేసిన సాంగ్స్ ను మేకర్స్ ఎడిటింగ్ లో సినిమా నుంచి తీసేస్తున్నారు. ఈ మధ్య చాలా సినిమాలు ఈ రూట్ లోనే వెళ్తున్నాయి. సినిమాల్లో పాటలు లేకపోతే రన్ టైమ్ కూడా చాలా కలిసొస్తుందని, అనవసరంగా సాంగ్స్ ఎందుకని చాలా మంది ఆడియన్స్ ఫీలవుతూ ఉంటారు. కానీ త్వరలో రాబోతున్న ఓ బాలీవుడ్ సినిమాలో ఏకంగా ఒకటికి తొమ్మిది పాటలుండటం అందరినీ ఆశ్చర్యపరుస్తుంది. జనవరిలో రిలీజ్ కానున్న అతి పెద్ద సినిమాల్లో బోర్డర్2 కూడా ఒకటి. సన్నీ డియోల్, వరుణ్ ధావన్, దిల్జిత్ దోసాంజ్, అహాన్ శెట్టి ఈ సినిమాలో ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. నటిపై పరువునష్టం దావా.. ఏకంగా రూ.100 కోట్ల షాక్! రిపబ్లిక్ డే సందర్భంగా బోర్డర్2 రిలీజ్ దేశభక్తి నేపథ్యంలో తెరకెక్కిన బోర్డర్2 రిపబ్లిక్ డే సందర్భంగా రిలీజవుతోంది. బోర్డర్ మూవీకి సీక్వెల్ గా వస్తున్న సినిమా కావడంతో ఆడియన్స్ లో ఈ సినిమాపై మంచి ఆసక్తి నెలకొంది. తాజాగా మేకర్స్ ఈ సినిమా ఆల్బమ్ ను రిలీజ్ చేశారు. బోర్డర్2 ఆల్బమ్ రన్ టైమ్ మొత్తం 50 నిమిషాలకు పైగానే ఉండటం చూసి అందరూ ఆశ్చర్యపోతున్నారు. బోర్డర్2లో 9 పాటలు సినిమాలో 9 పాటలుండటం సోషల్ మీడియాలో పెద్ద డిస్కషన్ గా మారింది. అయితే బోర్డర్2 ఆల్బమ్ పై ఆడియన్స్ నుంచి మిక్స్డ్ రెస్పాన్స్ వస్తోంది. ఈ 9 పాటల్లో కొన్ని బావున్నాయని కొందరు ప్రశంసిస్తుంటే, మరికొందరు యావరేజ్ అని, ఇంకొందరు బోర్డర్2 లాంటి భారీ సినిమాకు ఇంకా మంచి మ్యూజిక్ ఉంటే బావుండేదని తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. బన్నీ.. ఆ మూవీ ఉన్నట్టా? లేనట్టా? పాటలకే 50 నిమిషాలు బోర్డర్2 సినిమా 3 గంటల 20 నిమిషాలుండని ఇన్ సైడ్ టాక్. ఈ రన్ టైమ్ లో సుమారు 50 నిమిషాలు పాటలకే పోతే మిగిలిన రన్ టైమ్ సినిమాకు సరిపోతుందా అని కొందరు ప్రశ్నిస్తున్నారు. అయితే ఆడియన్స్ బోర్డర్2 ఆల్బమ్ లోని సాంగ్స్ కు ఎమోషనల్ గా కనెక్ట్ అయితే ఆ ఎమోషనే వారికి సినిమాపై మరింత ఆసక్తిని కలిగిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఒకవేళ మ్యూజిక్ ఎలాంటి ఇంపాక్ట్ చేయలేకపోతే త్వరలో రానున్న ట్రైలర్ పైనే ఆ భారం కూడా పడనుంది. ఏదేమైనా ఏకంగా 9 పాటలున్నాయని రివీల్ అవడంతో బోర్డర్2 వార్తల్లోకెక్కి ఊహించని విధంగా వార్తల్లో నిలిచింది.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559